


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 23 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 264 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి..



# అల్లు అర్జున్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత..

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి..ఆరుగురు అరెస్ట్ !



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు. కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప2 ప్రిమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.

సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

# సినీ సెలబ్రిటీస్ బాధ్యత గా వ్యవహరించండి : డీజీపీ

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

వ్యక్తిగతంగా తాము ఎవరికీ వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. పౌరులుగా ప్రతి ఒక్కరు బాధ్యాతాయుతంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత కంటే..సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదన్నారు.

నేడు కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రాన్ని డీజీపీ జితేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నటులు అల్లు అర్జున్ (సంధ్య థియేటర్ తొక్కిసలాట), మంచు మోహన్ బాబు (మీడియా ప్రతినిదిపై దాడి) ఘటనలపై ఆయన స్పందించారు.

మీడియా ప్రతినిదిపై దాడి నేపథ్యంలో చట్ట ప్రకారం సినీ నటుడు మోహన్ బాబుపై చర్యలు



# మరో ఏడాది సింగరేణి సీఎండీగా బలరాంనాయక్ !

## డిప్యూటేషన్ పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం

## ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు

సింగరేణి బొగ్గు గనుల సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బలరాం నాయక్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన పూర్తి అదనపు బాధ్యతల్లో చైర్మన్ అండ్ ఎండీగా డైరక్టర్ ఫైనాన్స్ కూడా విధులు నిర్వహిస్తున్నారు.

ఐఆర్ఎస్ అధికారి అయిన బలరాం నాయక్ డిప్యూటేషన్‌ను మరో ఏడాదిపాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ ప్రాంతానికి చెందిన బలరాం నాయక్ గత ఐదేళ్లుగా సింగరేణి సంస్థలో చేసిన సేవలు, చూపిన ప్రతిభ, కనబరిచిన పురోగతి దృష్ట్యా ఆయన్ను పూర్తి స్థాయిలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సీఎండీ)గా నియమించనున్నట్టు సమాచారం.



# సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని ఖండిస్తున్నా : సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనపై సీఎం రేవంత్ స్పందించారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జూబ్లిహిల్స్‌లో అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడి కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిపై అల్లు అరవింద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బన్నీ ఇంటి గోడలు ఎక్కి రాళ్లు రువ్విన ఆరుగురు ఓయూ జేఏసీ నేతలను అదుపులోకి తీసుకుని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కాగా, దాడికి పాల్పడిన వారిలో కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, బుద్దా ప్రేమ్ కుమార్ గౌడ్, ముక్క ప్రవీణ్ కుమార్, బైరు నాగరాజ్ గౌడ్, మరో ఇద్దరు నిందితులుగా పోలీసులు గుర్తించారు. నిందితులకు ఓయూ జేఏసీకి సంబంధాలున్నాయా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు.
రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.



## అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి

# సంజయ్ కుమార్ బాసట

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

ఐకాన్ స్టార్అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు.సంధ్యా థియేటర్ ఘటనలో మహిళ మరణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారని అన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడంతోపాటు అందరూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారని చెప్పారు. సమస్య ముగిసిన తర్వాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటన్నారు.ఎంఐఎంతో కలిసి పక్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఎంఐఎం ఐరన్ లెగ్



# సినిమా చూసి వెళ్తానన్నారని ఏసీపీ మినిట్ టూ మినట్ వివరించారు.

సంధ్య థియేటర్ ఘటనలో ఊహించని ట్విస్ట్ ఇచ్చిన పోలీసులు..

వీడియో రిలీజ్ చేసిన సీపీ

సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట ఘటన జరిగిన తీరుపై హైదరాబాద్ పోలీసులు వీడియో విడుదల చేశారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న పుష్ప-2 చిత్రం సందర్భంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మీడియా సమావేశంలో వీడియో విడుదల చేశారు పోలీసులు. మినిట్ టు మినిట్ వీడియో రిలీజ్ చేసిన హైదరాబాద్ పోలీసులు మొత్తం వ్యవహారాన్ని వివరించారు.

సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొన సాగుతోందని, న్యాయ పరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను సీపీ సీవీ ఆనంద్ విడుదల చేశారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకున్నా, తప్పుగా ప్రవర్తించినావదిలిపెట్టే ప్రసక్తే లేదని సీపీ హెచ్చరించారు. పబ్లిక్‌ను ఎక్కడైనా తోసివేస్తే తాటతీస్తామన్నారు. బౌన్సర్ల తీరుకు సెలబ్రిటీలదే బాధ్యత అన్నారు. ఏజెన్సీలు సైతం కొంత జాగ్రత్తలు వహించాలని సీపీ సూచించారు.

అనంతరం సంధ్య థియేటర్ వద్ద డిసెంబరు 4న రాత్రి అసలు ఏం జరిగిందో చిక్కడపల్లి ఏసీపీ రమేశ్ కుమార్ మీడియాకు వివరించారు. అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌ను కలిసి తొక్కిసలాట జరిగి ఒక మహిళ చనిపోయారని సమాచారం ఇచ్చామని ఏసీపీ తెలిపారు. ఈ ఘటనలో ఒక బాలుడు కూడా అపస్మారక స్థితిలో ఉన్నాడని,పరిస్థితి అదుపుతప్పింది. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని ఏసీపీ రమేష్ వివరించారు. అయినా.. మేనేజర్ సంతోష్, పోలీసులను అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారని తెలిపారు.

అతి కష్టం మీద వెళ్లి జరిగిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పానని ఏసీపీ పేర్కొన్నారు. అయితే, సినిమా చూసిన తర్వాతే వెళ్తానని చెప్పారన్నారు. డీసీపీ జోక్యం చేసుకుని 15 నిమిషాలు సమయం ఇచ్చి, అల్లు అర్జున్‌ను బయటకు తీసుకొచ్చామన్నారు. మేం లోపలికి వెళ్లే వీడియోలు ఉన్నాయి. అల్లు అర్జున్‌తో మాట్లాడే ఫుటేజ్ కోసం ప్రయత్నిస్తున్నామని చిక్కడపల్లి ఏసీపీ మీడియాకు వివరించారు.

# ముదురుతున్న తొక్కిసలాట వివాదం

**నిర్లక్ష్యానికి సాక్ష్యాలివిగో!**

**అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రానివ్వొద్దని ఆదేశిస్తూ సీఐ లేఖ.. అయినా పట్టించుకోని యాజమాన్యం**

**మహిళ చనిపోయిందన్నా స్పందించని అర్జున్**

**డీసీపీ వచ్చిన తర్వాత బయటకొచ్చారు**

**సంధ్య థియేటర్ ఘటనపై ప్రజెంటేషన్ ఇచ్చిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**

పుష్ప-2 ప్రీమియర్ షో రోజు సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది! ఆ సినిమాలోని 'తగ్గేదేలా' అన్న డైలాగ్ తరహాలో ఇరు వర్గాల మధ్య మాటల మంటలు రాజుకుంటున్నాయి! ఆరోజు జరిగిన ఘటనల క్రమాన్ని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వివరించడం.. దానిని ఖండిస్తూ సినీ నటుడు అల్లు అర్జున్ విలేకరుల సమావేశం నిర్వహించడం తాజా వివాదానికి కారణమైంది! 'ఓ మహిళ చనిపోయింది.. థియేటర్ నుంచి వెళ్లిపోవాలి' అంటూ పోలీసులు తనకు చెప్పలేదని అర్జున్ చెప్పడం వివాదాస్పదమైంది! దాంతో, పోలీసులు ఆదివారం స్పందించారు. ఆరోజు జరిగిన ఘటనల తాలూకు వీడియోలను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు! అల్లు అర్జున్‌ను థియేటర్ నుంచి ఏసీపీ, డీసీపీ బయటకు తీసుకువస్తున్న వీడియోను విడుదల చేశారు!

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 22 : పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సంద ర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతిపై ఎవరి వాదనలు వారు చెబుతున్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందిందని, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని స్వయంగా పోలీసు ఉన్నతాధికారులు వెళ్లి అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన అక్కడి నుంచి వెళ్లలేదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. చివరికి పోలీసు ఉన్నతాధికారులే వెళ్లి ఆయ న్ను బయటకు తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. అలాగే ఆయన వెళ్లిపోయేటప్పుడు కూడా కారు రూఫ్ నుంచి బయటకు వచ్చి చేతులు ఊపారని సీఎం వెల్లడించారు. కానీ, అల్లు అర్జున్ మాత్రం తనకు థియేటర్ వద్ద మహిళ చనిపోయిన సంగతి ఎవరూ చెప్పలేదని మీడియా సమావేశంలో తెలిపారు. మహిళ మరణించిన విషయం మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తనకు తెలిసిందన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, వ్యక్తిత్వ హననం చేస్తున్నారనీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4న రాత్రి సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందనే దానిపై ఆదివారం వీడియోల తో సహా 'మినిట్ టు మినిట్' వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు చూపారు. ఆ రోజు రాత్రి 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఘటనలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుష్ప-2 ప్రీమియర్ షో చూడడానికి అల్లు అర్జున్ థియేటర్‌కు రావద్దని పోలీసులు స్పష్టంగా చెప్పారన్నారు. ఆయన రాకకు అనుమతి ఇవ్వలేదని.. ఈ విషయాన్ని థియేటర్ యాజమాన్యం అర్జున్‌కు చెప్పారో, లేదో తమకు తెలియదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు.

12.%యిజూస్త్ర

చాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి
%శ్రీఖఎఖఅఎబ్వ
ఖీబశ్రీశ్రీంఎతీవవఅ

%బౌన్సర్ల భరతం పడతాం

ప్రస్తుతం సంధ్య థియేటర్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనని సీపీ ఆనంద్ అన్నారు. అయితే వీఐపీలు, వీవీఐపీల వద్ద ఉండే బౌ న్సర్లు, బౌన్సర్లను సరఫరా చేసే ఏజెన్సీలను హెచ్చరించారు. జనాన్ని అడ్డగోలుగా తోసేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. బౌన్సర్లను పెట్టుకున్న వారిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న పోలీసులను తోసినా, వారిపై చెయ్యి వేసినా వదిలిపెట్టబో మన్నారు. సంధ్య థియేటర్‌లో పోలీసులను బౌన్సర్లు తోసేసినట్లు వీడియో ఫుటేజీలు ఉన్నాయన్నారు.

10 వేల కెమెరాల ఫుటేజీని పరిశీలించాం

'సంధ్య థియేటర్ ఘటనపై అనేక రకాల వాదనలు వచ్చాయి. మా సోషల్ మీడియా బృందం శోధన చేసింది. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్, అసెంబ్లీలో జరిగిన చర్చపైనా మేం స్పందించాం. దాదాపు వారం రోజులుగా 10 వేల కెమెరాలు, చాలా మంది ప్రజలు తమ సెల్‌ఫోన్లలోనూ వీడియోలు తీశారు. అక్కడ ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా చానెళ్ల ద్వారా వచ్చిన బైట్స్‌ను పరిశీలించాం. అన్నింటినీ క్రోడీకరించి పది నిమిషాల వీడియోను రూపొందించాం' అని సీపీ వివరించారు.

ఈ నెల 2న సాయంత్రం 5.35 గంటలకు సంధ్య థియేటర్ మేనేజర్ నాగరాజు ఏసీపీ కార్యాలయంలో దరఖాస్తు అందజేసి, ఆ తర్వాత ఎస్‌హెచ్‌వోకి ఇచ్చారు. 3న థియేటర్‌ను సందర్శించిన ఎస్‌హెచ్‌వో.. అల్లు అర్జున్, చిత్ర బృందం వస్తే జనం గుమిగూడే పరిస్థితి వస్తుందని భావించారు. చిత్ర బృందాన్ని రానివ్వొద్దని ఆదేశిస్తూ 4న థియేటర్ యాజమాన్యానికి లెటర్ ఇచ్చారు. ఆ పత్రాలను పీపీటీలో చూపించారు.

ఆ రోజు జరిగింది ఇదీ..

ఈ నెల 4న రాత్రి 9.15 గంటలకు అల్లు అర్జున్ మామ, కూతురు ఫార్చ్యూనర్ కారులో థియేటర్ లోపలికి వచ్చారు. (వీడియో చూపారు)

ఆ తర్వాత అల్లు అర్జున్ కారు లోపలికి వచ్చేందుకు గేట్ తెరవడంతో జనం ఒక్కసారిగా లోపలికి వచ్చారు. దీంతో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. (పోలీసులు వీడియో చూపారు)

ఆ తర్వాత నల్లరంగు స్కార్పియో కారులో అల్లు అర్జున్ కొడుకు వచ్చాడు. (వీడియో ఉంది)

రాత్రి 9.25 గంటల తర్వాత రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ థియేటర్ గేటు నుంచి లోపలికి వచ్చారు. (వీడియో ఉంది)

సుమారు రాత్రి 9.28 నుంచి 9.34 గంటల సమయంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మెట్రో స్టేషన్, సంధ్య థియేటర్ వరకు కార్ సన్‌రూఫ్ నుంచి బయటకు వ చ్చిన అల్లు అర్జున్ అక్కడి ప్రజలకు చేతులు ఊపుతూ, అభివాదం చేస్తూ ర్యాలీగా వచ్చారు. జన సమూహం సంధ్య థియేటర్ వైపు కదిలింది. (వీడియో చూపారు)

9.35 సమయంలో దాదాపు ప్రైవేట్ సెక్యూరిటీ (బౌన్సర్లు) 40-50 మంది థియేటర్ మెయిన్ గేట్ లోపలికి ప్రవేశించారు. (వీడియో ఉంది)

9.35-9.40 మధ్య లోయర్ బాల్కనీకి వెళ్లే గ్రిల్ గేట్ మార్గంలో జనం పెరగడంతో గేట్ విరిగి తొక్కిసలాటకు దారి తీసింది. (వీడియో ఉంది)

9.40 సమయంలో అర్జున్ బౌన్సర్లు అప్పర్ బాల్కనీకి వెళ్లే మార్గాన్ని అధీనంలోకి తీసుకొని ఆయ న్ని పైకి తీసుకెళ్లారు. (వీడియో ఉంది)

పెద్దఎత్తున ప్రేక్షకులు రావడంతో లోయర్ బాల్కనీ నిండిపోయింది. ఆ సమయంలో అదే ప్రాంతం లో ఉన్న రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ స్పృహ కోల్పోయారు. (అక్కడి వీడియో చూపలేదు). అల్లు అర్జున్ అప్పర్ బాల్కనీకి చేరడంతో అతన్ని చూసేందుకు కొందరు లోయర్ బాల్కనీ నుంచి పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. (వీడియో చూపారు)

సుమారు 9.45-9.50 మధ్య అపస్మారక స్థితికి చేరిన రేవతి, శ్రీతేజలను గుర్తించిన పోలీసులు, జనం.. థియేటర్ బయటకు తీసుకొచ్చారు. వారికి పోలీసులు సీపీఆర్ చేసిఆస్పత్రికి తరలించారు.(వీడియో ఉంది)

10.45 గంటల సమయంలో ఏసీపీ ఆస్పత్రి నుంచి తిరిగి వచ్చాక.. థియేటర్ బయట పరిస్థితి, రేవతి చనిపోయిన విషయం, ఆమె కుమారుడు శ్రీతేజ పరిస్థితిపై అర్జున్‌కి తెలియజేయడానికి అనేకసార్లు ప్రయత్నించినా ఆయన మేనేజర్ సంతోష్ అడ్డుపడ్డాడు. తాను తెలియజేస్తానని చెప్పాడు. అర్జున్‌ని తీసుకెళ్లాలని అతనికి చెప్పారు. (వీడియో లేదు)

సుమారు రాత్రి 11.45 వరకు మేనేజర్ అర్జున్‌ని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదు. దీంతో ఏసీపీ నేరుగా అల్లు అర్జున్ దగ్గరకు వెళ్లి రేవతి, శ్రీతేజల పరిస్థితి, బయట రద్దీ ఉన్న జనం గురించి చెప్పి వెళ్లిపోవాలని సూచించారు. కానీ, అల్లు అర్జున్ తాను సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని చెప్పారు. దీంతో సీరియస్ అయిన సెంట్రల్ జోన్ డీసీపీ.. అర్జున్‌ను తీసుకొని వెళ్లాలని అతని మేనేజర్‌కు గట్టిగా చెప్పారు. మేనేజర్ పది నిమిషాలు సమయం అడగ్గా, పోలీసులు ఆలోపు థియేటర్ రూట్ క్లియర్ చేశారు. (వీడియో లేదని, వెతుకుతున్నామని చెప్పారు)

రాత్రి 12.05 గంటల సమయంలో డీసీపీ థియేటర్ లోపలికి వెళ్లి అల్లు అర్జున్‌ని బయటకు తీసుకొచ్చారు. థియేటర్ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలోనూ కారు సన్‌రూఫ నుంచి పైకి వచ్చిన అర్జున్.. మళ్లీ చేతులు ఊపుతూ, అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఆ సమయంలోనూ థియేటర్ ఎదురుగా రోడ్లపై విపరీతమైన రద్దీ నెలకొంది. (వీడియో ఉంది)

సినిమా చూశాకే వెళ్తానన్నారు: ఏసీపీ

అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ దగ్గరకెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ తెలిపారు. 'మీరు థియేటర్‌కు వచ్చిన సమయంలో తొక్కిసలాట జరిగింది. దానివల్ల ఒక మహిళ చనిపోగా, బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలి' అని చెప్పామన్నారు. మేనేజర్ తమను అల్లు అర్జున్ వద్దకు వెళ్లనివ్వలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని, అయినా సినిమా చూసిన తర్వా తే వెళ్తామని ఆయన చెప్పారని వెల్లడించారు. డీసీపీ ఆదేశాల మేరకు అల్లు అర్జున్‌ను థియేటర్ లోపలి నుంచి బయటకు తీసుకొచ్చినట్లు వివరించారు.

15 రోజులుగా మనశ్శాంతి లేదు

'తొక్కిసలాటలో రేవతి చనిపోవడం చాలా భాధాకరం. 15 రోజుల నుంచి దీని గురించే బాధ పడుతున్నా. మనఃశాంతి లేదు' అంటూ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ సీఐ రాజునాయక్ కన్నీటిపర్యంతమయ్యారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో ఒక ప్రాణాన్ని కాపాడలేకపోయాన్న బాధ ఉందన్నారు. తన చేతుల్లోనే ఆమె ప్రాణం పోయిందని వాపోయారు. తనకు ఇచ్చిన లేఖలోనే ప్రీమియర్ షోకు చిత్ర బృందం రావద్దని ఆదేశిస్తూ థియేటర్ యాజమాన్యానికి తెలియజేశానన్నారు.


సినిమా ప్రమోషన్ కాదు.. పౌరుల భద్రతే ముఖ్యం

మేం ఎవరికీ వ్యతిరేకం కాదు: డీజీపీ

12.%యిజూస్త్ర

%కరీంనగర్ క్రైం, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పౌరుల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యం కాదని రాష్ట్ర డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అల్లు అర్జున్ సినిమా హీరో అయినప్పటికీ బయట సామాన్యుడేనని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అర్థం చేసుకొని మసలుకోవాలని చెప్పారు. వ్యక్తిగతంగా తాము ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పౌరుల భద్రత చాలా ముఖ్యమన్నారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని, చట్ట ప్రకారం అల్లు అర్జున్‌పై చర్యలు తీసుకున్నామని తెలిపారు. సినీ నటుడు మంచు మోహన్‌బాబుది కుటుంబ గొడవని, వారు కొంత మారారని చెప్పారు. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని చెప్పలేదని, ఇటీవల రాష్ట్ర సరిహద్దులో ఇద్దరిని ఇన్‌ఫార్మర్ల పేరిట చంపేశారని పేర్కొన్నారు.





# సినీ సెలబ్రిటీస్ బాధ్యత గా వ్యవహరించండి : డీజీపీ

ఉంటాయని డీజీపీ జితేందర్ చెప్పారు. 'వ్యక్తిగతంగా మేం ఎవరికీ వ్యతిరేకం కాదు. పౌరులుగా అందరూ బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రజల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యం. ఆయన సినీ హీరో (అల్లు అర్జున్) కావొచ్చు.. క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదు. ఇలాంటి ఘటనలు ప్రజల భద్రతకు మంచిది కాదు. సినిమాల్లో హీరోలు అయినా బయట మాత్రం పౌరులే. పోలీసు శాఖ చట్టానికి లోబడి పనిచేస్తుంది. తప్పు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తాం' అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు.'సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశాం. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో చట్ట ప్రకారం ఆయనపై చర్యలు ఉంటాయి. మోహన్ బాబుది వారి కుటుంబ సమస్య. ఇంటి సమస్య కాబట్టి వాళ్లే పరిష్కరించుకోవాలి. హీరోలు స్థానిక పరిస్థితులకు అనుకులంగా వ్యవహరించాలి. ప్రజలకు రక్షణ కల్పించడం మా మొదటి ప్రాధాన్యం. మహిళలు ,పిల్లల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రజల భద్రత కోసం 24 గంటలు పని చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం చొరవ వల్లే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం' అని తెలంగాణ డీజీపీ జితేందర్ చెప్పుకొచ్చారు.

# అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాసట

పార్టీ అని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందని విమర్శించారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తుంటే ఏనాడైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాముకాటుకు గురై నిత్యం చనిపోతుంటే మీరెన్నడైనా బాధ్యత వహించారా అని నిలదీశారు. మీకో న్యాయం%శా%. ఇతరులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పలికారు.

# 1.5 డిగ్రీల ముప్పు

**భూమి సగటు ఉష్ణోగ్రతలు అంతకు మించి పెరగకూడదని 2015లో పారిస్‌లో ఒప్పందం**

**భూతాప నియంత్రణలో విఫలం 2023లోనే దాటేశాం**

**ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాలు**

2024 ముగిసిపోవచ్చింది. మరికొద్దిరోజుల్లో కొత్త ఏడాదిలోకే కాదు.. కొత్త ప్రమాదంలోకీ అడుగుపెట్టబోతున్నాం. పారిశ్రామిక విప్లవానికి ముందున్న ఉష్ణోగ్రతలతో పోలిస్తే భూతాపం 1.5 డిగ్రీలకు మించకుండా చూసుకుందామంటూ 2015లో ప్రపంచదేశాలు పారిసలో కుదుర్చుకున్న ఒప్పందం అమలు కాలేదని.. ఆ పరిమితిని 2023లోనే దాటేశామని శాస్త్రజ్ఞులు ఇటీవల హెచ్చరించారు. భారత్ సహా చాలా దేశాల్లో ఇప్పటికే ఆ ప్రభావం కనపడుతోంది! ఎండాకాలంలో మునుపెన్నడూ ఎరగని ఉష్ణోగ్రతలు.. వానాకాలంలో ముంచెత్తుతున్న వరదలు.. చలిదేశాల్లో నదులు ఎండిపోవడం.. ఎడారుల్లో వరదలు.. కార్చిచ్చు ఘటనలు పెరిగిపోవడం వంటి విపరీత పరిణామాలు సంభవిస్తున్నాయి. ఇకనైనా మానవాళి మేలుకుని భూతాపానికి చెక్‌పెట్టే సమర్థమైన చర్యలు తీసుకోకపోతే ప్రమాదమని శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎండాకాలంలో భరించలేనంత వేడి. బయటికెళ్తే నెత్తి మాడ్చేసేంత ఎండ. చలికాలంలో భయంకరమైన చలి. వానాకాలంలో ఆనకట్టలు తెగిపోతాయేమో అన్నంత స్థాయిలో వరదలు.. ఇదీ కొన్నేళ్లుగా మన దేశంలో పరిస్థితి! ఒక్క భారత్‌లోనే కాదు.. ప్రపంచంలో చాలా దేశాల్లో ఇటీవలికాలంలో ప్రకృతి వైపరీత్యాలు సర్వసాధారణంగా మారాయి. దీనికి కారణం.. భూతాపం. నానాటికీ పెరుగుతున్న భూ ఉపరితల ఉష్ణోగ్రతలు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారుతున్నాయి. మన భూమి సగటు ఉష్ణోగ్రత.. నాసా లెక్కల ప్రకారం 15 డిగ్రీలు. కానీ, పారిశ్రామికీకరణవల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు, మానవ జీవనశైలిలో భారీ మార్పుల (ఏసీలు, ఫ్రిజ్‌లు, జనరేటర్లు, ఇన్వర్టర్ల వంటివాటి వాడకం పెరిగిపోవడం) కారణంగా భూమి సగటు ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పారిశ్రామిక యుగం మొదలైన తర్వాత భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం మొదలై ఆ ప్రభావం ప్రకృతిపై పడింది.

%దీనివల్ల హిమనీనదాలు, ఆర్కిటిక్ ప్రాంతంలో మంచు భారీగా కరిగి ప్రపంచవ్యాప్తంగా సముద్రమట్టాలు పెరిగాయి. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో సైతం పెనుమార్పులు సంభవించి.. రుతువులు గతి తప్పడం మొదలైంది. సకాలంలో వానలు కురవకపోవడం.. కురిస్తే కుంభవృష్టిగా ముంచెయ్యడం.. ఎండాకాలంలో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కావడం.. ఒక ఏడాది అతివృష్టి, మరో ఏడాది అనావృష్టి.. ఇలా తీవ్రస్థాయిప్రకృతి విపత్తులు భయపెడుతున్నాయి. ఈ పరిస్థితిని ఊహించే.. ప్రపంచ దేశాల ప్రతినిధులు 2015లో దాదాపు రెండువారాలపాటు పారిసలో సమావేశమై పర్యావరణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. భూమి సగటు ఉష్ణోగ్రతలు 1850-1900 నాటికి ఎంత ఉన్నాయో.. దానికి 1.5 డిగ్రీలకు మించి పెరగకుండా చూసుకోవాలన్నది దాని సారాంశం. ఈమేరకు కర్బన ఉద్గారాలను దశలవారీగా తగ్గించుకునేందుకు ప్రపంచదేశాలకు వెసులుబాటు కల్పించారు. కానీ.. ఒక్క 2023లోనే ప్రపంచదేశాల చర్యలు భూతాపాన్ని 1.49 డిగ్రీల మేర పెంచాయని, ఇప్పుడు ఆ పరిమితిని కూడా దాటేశామని లీడ్స్, లాంకస్టర్ వర్సిటీల పరిశోధకుల అధ్యయనంలో వెల్లడైంది.

రెండు కారణాలు..

భూతాపానికి రెండు కారణాలుంటాయి. ఒకటి ప్రకృతి సహజమైనది, రెండోది మానవ కారకం. మానవుల నిర్లక్ష్యం కారణంగా పర్యావరణంలో మార్పులు కలగడం మొదలైంది 1850ల నుంచి అని శాస్త్రజ్ఞులు ఇన్నాళ్లుగా భావిస్తున్నారు. కానీ లీడ్స్, లాంకస్టర్ వర్సిటీల పరిశోధకులు.. ప్రాచీన మంచు ఫలకాలపై చిక్కుకుపోయిన వాయువులను విశ్లేషించి, మానవ కారక పర్యావరణ మార్పులు 1700 నుంచే ప్రారంభమైనట్టు తమ అధ్యయనంలో తేలిందని వెల్లడించారు. 2015లో పారిసలో జరిగిన కాప్ 21 సదస్సులో సమావేశమైన ఐపీసీసీ లెక్కల ప్రకారం మానవుల వల్ల పెరిగిన ఉష్ణోగ్రతలు 1.31 డిగ్రీల సెల్సియస్ అయితే.. లీడ్స్, లాంకస్టర్ వర్సిటీ పరిశోధకుల లెక్కల ప్రకారం అది ఎప్పుడో 1.5 డిగ్రీలు దాటిపోయింది!! కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సీ3ఎస్) కూడా 2024 ముగిసేనాటికి భూమి సగటు ఉష్ణోగ్రత ఆ 1.5డిగ్రీలను దాటబోతున్నట్టు అంచనా వేసింది. .

అగ్రదేశాలు డబ్బులిచ్చేనా?

కోపెన్‌హ్యాగన్‌లో 2009లో జరిగిన కాప్ సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. పారిశ్రామికీకరణతో లాభపడ్డ అమెరికా, ఐరోపా దేశాలు.. కర్బన ఉద్గారాలను తగ్గించుకోవాలనుకునే దేశాలకు పదిహేనేళ్లపాటు ఏడాదికి 100 బిలియన్ డాలర్ల సాయం చేయాల్సి ఉంది. కానీ, ఆ హామీని అవి నిలబెట్టుకోలేదు. 2020 నుంచి మొదలుపెట్టి నాలుగేళ్లు మాత్రమే ఇచ్చాయి. ఈ నేపథ్యంలో.. కిందటి నెలలో (నవంబరు 11-22 నడుమ) అజర్‌బైజాన్‌లోని బకులో జరిగిన కాప్-29 సదస్సులో ఇది ప్రధాన అంశంగా మారింది. ఏడాదికి 100 బిలియన్ డాలర్లు కాదని.. అభివృద్ధి చెందిన దేశాలు 'క్లైమేట్ ఫైనాన్స్' కింద ఏడాదికి లక్ష కోట్ల డాలర్ల చొప్పున ఇవ్వాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండ్ చేశాయి. కానీ.. చివరికి ఏటా 300 బిలియన్ డాలర్లు ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. అయితే.. 2015 నుంచి 24 నడుమ 100 బిలియన్ డాలర్లే ఇవ్వని దేశాలు 300 బిలియన్ డాలర్లు ఇస్తాయా? అన్నది.. ట్రిలియన్ డాలర్ల ప్రశ్న!!

1.5 డిగ్రీల పరిమితి దాటితే?

భూతాపం 1.5 డిగ్రీల పరిమితి దాటితే సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి కొన్నిరకాల సముద్ర జీవులు వేరే ప్రాంతాలకు వలసవెళ్లిపోతాయి. దీనివల్ల సముద్ర జీవావరణం దెబ్బతింటుంది. అలా వేరే ప్రాంతాలకు వలస వెళ్లలేని జీవులు, పగడపు దీవులు అంతరించిపోతాయి. పసిఫిక్ మహాసముద్రంలో కొన్ని దీవులు మునిగిపోతాయి. సముద్ర పర్యావరణం దెబ్బతినడంతో ఆహార సరఫరా శృంఖలానికి (ఫుడ్ సప్లై చైన్) విఘాతం కలుగుతుంది. ధ్రువపు మంచు కరిగి సముద్రమట్టాలు పెరగడంతో తీరప్రాంతాలు మునిగిపోతాయి. వీటన్నింటివల్లా ఏడాదికి 11 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం.. కార్చిచ్చు ఘటనలు పెరిగి వాయుకాలుష్యం ప్రబలుతుంది. సమయం సందర్భం.. రుతువులతో సంబంధం లేకుండా.. వానలు కురుస్తాయి. కరువులు వేధిస్తాయి. ఫలితంగా పేదరికం పెచ్చరిల్లుతుంది.

# ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి..

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో ఖమ్మం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దీన్లో భాగంగా చారిత్రక ఖిల్లా అభివృద్ధికిరూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం చేపడతామన్నారు. వీటికి అదనంగా మరో 15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి అడిగామన్నారు. తద్వారా నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి పర్యాటకంగానూ అనువుగా ఉంటుందన్నారు. దీనికి తోడు వెలుగుమట్ల అర్బన్ పార్కు 550 ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి భవిష్యత్తులో దానిని జంతుప్రదర్శనశాలకు అనువుగా మార్చనున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నగరంలో క్రీడల అభివృద్ధి కోసం ఆధునిక సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కు 8.5 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతోపాటు నగరంలో మోడరన్ శ్లాటర్ హౌస్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాపర్తి నగర్ నుంచి డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్డు కోసం రూ.1.15 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించి, పనులు కూడా మొదలుపెట్టినట్టు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

లిరూ.220 కోట్లతో తాగునీటి సరఫరా పథకం మంజూరు..

ఖమ్మం నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తిని తీర్చడం కోసం రూ .220 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పథకం మంజూరు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిలో భాగంగా రెండు కోట్ల 60 లక్షల లీటర్ల సామర్థ్యం గల 18 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతామన్నారు. దీంతోపాటు నగరంలో అంతర్గతంగా 200



కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫలితంగా 23,200 కొత్త నీటి కుళాయిల మంజూరుకు అవకాశం లభిస్తుందన్నారు.

లి రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు శ్రీకారం

ఖమ్మం నగరంలో అమృత్ పథకం కింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ పథకం ఇప్పటికే మంజూరు అయిందని పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రానున్న రోజుల్లో సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం, వరద నివారణ చర్యల డిపిఆర్లు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు మున్నేరు వరద బారిన పడకుండా అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంప్రదించి నిపుణుల కమిటీకి పంపినట్లు వెల్లడించారు.

## ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి..

### స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన...ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22, (అక్షరంన్యూస్)**

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసేందుకు నగరంలోని పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి ఆధ్వర్యంలో గంజాయి సేవించేందుకు అడ్డాలుగా చేసుకున్నట్లు భావిస్తున్న పలు ప్రాంతాలలో నిఘా పెట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం , ఆదివారం లలో అయా ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ పేర్కొన్నారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం లాంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి సేవించే అడ్డాల తో పాటు నగరంలోని రోటరీ నగర్ ట్యాంక్, %ాదీ×ు% కళాశాల పరిసరాలు, మమత వైద్య కళాశాల పరిసరాలు, శాంతి నగర్ పాఠశాల పరిసరాలు, చర్చి కంపౌండ్ , జహీర్పురా పార్క్ పరిసరాలు,ప్రకాష్ నగర్ , ఎన్టీఆర్ సర్కిల్ ,కొత్త బస్టాండ్, గట్టయ్య సెంటర్ ,సరిత క్లినిక్, సారథి నగర్ దిగువ రైల్వే వంతెన, గొల్లగూడెం పరిసరా ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన భువనగిరి ఎంపీ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 22 :**

జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన మారుజోడు రాంబాబును ఆదివారం జిల్లా కేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బసుక శివరాజు యాదవ్, జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు లోనే శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మహా కోలాటం

**1001 మంది మహిళలతో హనుమాన్ చాలీసా కోలాట ప్రదర్శన**

**స్పీచ్ వెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం**

**హాజరైన వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ కె.వి.రమణ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 22(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ 12 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ కె.వి.రమణ, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 1001 మంది మహిళలతో హనుమాన్ చాలీసా కోలాట ప్రదర్శనను వైభవంగా నిర్వహించారు. దీంతో ఆధ్యాత్మిక విభాగంలో స్పీచ్ వెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించినట్లు వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ కెవి రమణ తెలిపారు. కొప్పూరు ఆంజనేయ స్వామి ఆలయం ఆధ్యాత్మిక విభాగంలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించడం గర్వంగా ఉందని, ఈ మహత్కార్యంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతి వార్షికోత్సవానికి బ్రహ్మోత్సవాలు, యాగాలు నిర్వహిస్తున్నామని ఈసారి వరల్డ్ రికార్డు దిశగా హనుమాన్ చాలీసా మహా కోలాట ప్రదర్శనను నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కాసం రమేష్ గుప్తా తెలిపారు. ఈ వేడుకను చూసేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తేజస్వి డాన్స్ అకాడమీ చైర్మన్ శ్వేత, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, గద్ద సమ్మయ్య, ఆలయ అర్చకులు ఉపేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సైన్స్ క్విజ్ పోటీలో మెరిసిన తల్లాడ బాల భారతి విద్యార్థులు...

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్లో నిర్వహించిన “ఉమ్మడి ఖమ్మం జిల్లా సైన్స్ క్విజ్” పోటీలో బాల భారతీ విద్యాలయానికి చెందిన లక్ష్మి శ్రీజా(10వ తరగతి )మరియు ఉజ్వల(9వ తరగతి )విద్యార్థులు 4వ స్థానం సాధించారు. సుమారు 75 పాఠశాలల నుండి 250 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ విభాగంలో తల్లాడకు చెందిన బాల భారతి విద్యాలయం విద్యార్థులు 4వ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు.ఈ విజయంపై బాల భారతీ విద్యాలయ పరిపాలన మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండల విద్యాధికారి ఎన్ దామోదర ప్రసాద్ , పాఠశాల కరెస్పాండంట్ కోటగిరి ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్ తాల్లూరి రామారావు,ఏ.ఓ యాచమనేని శశాంక్ విద్యార్థులను అభినందించారు.

## కనుల పండుగ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ /22 అక్షరం న్యూస్:**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొ ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడింది కార్యక్రమాన్ని ఆసిఫ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, నాగేష్, గురు స్వామి సాయిబాబా, రామచంద్ర గురుస్వామి, వధియార్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కాలువ పునరుద్ధరణతో ఐదు వేల ఎకరాలకు సాగు నీరు

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



**జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 22:**

దేవాదుల ద్వారా సాగు నీరు అందించడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బోయినిగూడెం నుండి కంచనపల్లి మీదుగా లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట రిజర్వాయర్కు వెళ్లే ప్రధాన కాలువ పునరుద్ధరణ పనులను మండలంలోని కంచనపల్లి వద్ద జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన కాలువ పురుద్ధరణ పనులతో మండలంలోని కంచనపల్లి, గబ్బెట, కన్నాయిపల్లి, కోడూరు, రావ ఉన్నగూడెం గ్రామాలలోని సుమారు ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందనుందని అన్నారు. ప్రధాన కాలువ పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, కావటి భాస్కర్, లోనే రవిందర్, కదుదుల హరినాథ్, విజయమేరి, సోమాజీ, లక్ష్మారెడ్డి, బండి వెంకన్న, అశోక్, లోనే లక్ష్మయ్య, ఉపేందర్, తాటికొండ వెంకటేష్, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - సిఐటియు నాయకుల డిమాండ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 22 / అక్షరం న్యూస్ :**

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్లు అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హామీలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో సుమారు 65,000 మంది కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్ ఉన్నారని అన్నారు. అయితే వారికి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడంలేదని ప్రభుత్వం నుంచి ఉద్యోగాల క్రమబద్ధీకరణ కావడం లేదని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చుల నిమిత్తం రూ.50 వేలను ఇవ్వాలని అన్నారు. కార్మికులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. జమ చేయని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు సురేష్, జగన్, సుభాష్, రామాంజనేయులు, నవీన్, నరేందర్, రాము, లక్ష్మీనారాయణ, కార్మికురాలు భారతమ్మ, అంజమ్మ, పార్వతమ్మ, స్వరూప, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు అఖిలపక్షపార్టీలు ఖండన..




**అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని కోరుతూ ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన... హెూంమంత్రి అమిత్‌షా వైఖరి రాజ్యాంగ విరుద్ధం...అఖిలపక్ష పార్టీల నాయకులు**

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండిరచాయి. పార్లమెంటులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధమని , ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం జరిగిన నిరసన సభలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, యం.యల్. మాస్ లైన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య, ఎస్.డి.హూస్సేన్‌లు మాట్లడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్‌షా హెూంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్ర్యం, సామాజిక మార్పుకు ప్రతీక అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని, దాని ఆనవాళ్ళు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులు, మైనార్టీలు, ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందూత్వ విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి, అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తుగూడదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిరచాలన్నారు. రాబోయే కాలంలో దళితులు, బహుజనులు, మైనార్టీలు, ప్రశ్నించేవారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, ఎం.ఎల్.మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, ర%ఝు%న్సీ, ఎం.సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు పిన్నింటి రమ్య, ఖమ్మం 1టౌన్ కార్యదర్శి ఎస్.కె.నాగుల్‌మీరా, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## 80 లక్షలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఖమ్మం /వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు మరియు మున్సిపాలిటీ పరిధిలోని 80 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... వైరా నియోజకవర్గ కేంద్రంలో నా క్యాంపు కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి కార్యక్రమాలతో భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కని విని ఎరగని రీతిలో సిసి రోడ్లు గాని బీటీ రోడ్లు గాని కొన్ని కోట్లలో శాంక్షన్ చేపించి వర్కులు చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తిచేయడం జరిగింది వైరా నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకుంటూ వెళుతున్నాను ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో అది సంక్రాంతి కల్లా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుంది. ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తోంది ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వైరా శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల వడ్డే నారాయణ , కారేపల్లి తెల్లారి చంద్ర ప్రకాష్ , జూలూరుపాడు మంగీలాల్ ,ఎన్కూర్ స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్ , నరవనేని అశోక్ , మట్టూరు వెంకటేశ్వరరావు , పొదిలి హరినాథ్, పనితి శీను, ఇటుకల మురళి,చప్పిడి వెంకటేశ్వర్లు, జవాజి నాగరాజు , మట్టూరి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, తేలూరు వీరయ్య, కొప్పురావూరి శబరినాథ్, ఎస్కే సైదా సూరంపల్లి రామారావు, పెదప్రోలు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు త్వరలోనే తీపి కబురు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 22.**

సమగ్ర శిక్ష ఉద్యోగులకు త్వరలోనే తీపి కబురు అందున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో చేస్తున్న సమగ్ర సమ్మె ఆదివారం నాటికి 17 రోజుకు చేరుకుంది. సమగ్ర శిక్ష ఉద్యోగులకి సంఘీభావం ప్రకటించిన ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకి న్యాయం జరిగేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని, అతి త్వరలోనే మీ కుటుంబాల్లో వెలుగులు నింపే ప్రయత్నం జరుగుతుందని ఉద్యోగుల్లో ఆశ్చర్య నింపారు. గత ప్రభుత్వాలు మిమ్మల్ని పట్టించుకోలేదు ఇప్పుడున్నటువంటి మంచి మనసున్న నాయకుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి మీ కష్టసుఖాలు తెలిసినటువంటి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ సమస్యపై చర్చిస్తూనే ఉన్నారు. అతి త్వరలోనే మీకు తీపి కబురు అందుతుందని తెలియజేశారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ మొదటగా విద్యాశాఖలో విలీనం చేయాలని ఒక సూచనని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఒక్క సంవత్సర కాలంలోనే అందరి సమస్యలను తీరుస్తున్నటువంటి ముఖ్యమంత్రి మీ సమస్యను కూడా అతి త్వరలోనే తీరుస్తారని నాకు నమ్మకం ఉంది కచ్చితంగా మీ న్యాయం జరుగుతుంది తెలియజేశారు. సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మానుకోట జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఖాదర్, భాస్కర్ రావు, ప్రభాకర్, అనిల్, రాజశ్రీ, నవీన్ ఉదయ్ రమేష్ జిల్లాలోని 16 కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ వివిధ మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గణిత దినోత్సవం..




**ఖమ్మం/వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గణిత దినోత్సవం శ్రీనివాసరామానుజన్ 137వ జయంతిని గురువారం పురస్కరించుకొని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ వారు రామానుజన్ చిత్రపటానికి పూలమాలను అలంకరించి రామానుజన్ ప్రతిభ ను కొనియాడారు. విద్యార్థులు రామానుజన్ నంబర్ 1729 గురించి, అతడు కనుగొన్న థీరమ్స్ మరియు ఫార్ములాలు కొన్నింటిని వివరించి ఆకట్టుకున్నారు.మ్యాథ్స్ మ్యాజిక్ సాంగ్, సాలిడ్ సేప్స్ డాన్స్, మ్యాథ్స్ యాక్టివిటీలో భాగంగా క్యూబ్ ను ఉపయోగించి ప్రతివైపు ఒకే కలర్ వచ్చేలా ఏర్పాటు చేయటం, ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన టేబుల్ డాన్స్, ఆట పాటలతో మ్యాథ్స్ నేర్పించటం, ఫ్లకార్డులు ఉపయోగించి నంబర్ల యొక్క ప్రాధాన్యతను వివరించే తీరు అద్భుతంగా ఉంది. దానితో పాటుగా మాథ్స్ క్విజ్ ని ఏర్పాటు చేసి బహుమతుల ప్రదానోత్సవం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి అని, 15 ఏళ్ళ వయస్సు లోనే పెద్ద పెద్ద ప్రొఫెసర్లకే సాధ్యంకాని ఆల్జీబ్రా, అనలైటికల్ జామెట్రి సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాలు లేకుండా కనుగొన్నారని, ప్రతి ఆవిష్కరణలో గణితం నిర్దిష్టమై ఉంటుందని నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలకు పరిష్కారం గణితమని, వేగం, ఖచ్చితత్వం రెండు గణితానికి మూలస్తంభాలని అటువంటి గణితాన్ని, గణిత మేధావిని స్ఫూర్తిగా తీసుకొని మిమ్మల్ని మీరు తీర్చి దిద్దుకోవాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన..


**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి**



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను హైదరాబాద్ ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసిన అడప అనిల్ చౌదరి , అక్బర్, శ్రీకాంత్, కట్టా రమేష్ పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి.. టిపిటిఎఫ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 22 /అక్షరం న్యూస్ :**

గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హెూదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి .... మంత్రి తుమ్మల



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ , డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ , కార్పోరేటర్లు కమర్తపు మురళి , మలీదు వెంకటేశ్వర్లు , లకావత్ సైదులు నాయకులు సాధు రమేష్ రెడ్డి , పాలెపు వెంకటరమణ , డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

### మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా...

**భద్రాద్రి కొత్త గూడెం జిల్లా /కొత్త గూడెం /డిసెంబర్ 22/అక్షరం న్యూస్ :**



రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో గల తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ వారు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు లకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్ర కటనలో తెలిపారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో గల గ్రూప్ -1, 2, 3, 4 మరియు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకు ఉద్యోగ పరీక్షలకు హాజరు కానున్న మైనారిటీ వర్గాల వారి కొరకు 4నెలల పాటు ఈ యొక్క శిక్షణను అందించటం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ పొందేందుకు అభ్యర్థులు తమ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికేట్ ల జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ లతో జనవరి 15 లోపు హైదరాబాద్ లోని మైనారిటీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో లేదా జిల్లాలలో గల మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఇట్టి అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాల కోసం 8520860785 నంబరు ను సంప్రదిం చాలని కోరారు.

## ముక్కోటి ఉత్సవాలకు రండి.



**జిల్లా కలెక్టర్ కు ఈవో ఆహ్వానం ..**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 22 /అక్షరం న్యూస్ : జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు



# సొంతింటి కల నెరవేరేనా..!

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు

## మండలంలో 12565 'ఇందిరమ్మ' దరఖాస్తులు

## కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 21(అక్షరం న్యూస్):** పేదల సొంతింటి కల నెరవేరడం లేదు. గత ప్రభుత్వ హయాంలో సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ. 3 లక్షలు ఇస్తామని పేర్కొనడంతో పాటు కొందరికి ప్రొసిడింగ్ ఆర్డర్లను సైతం ఇచ్చింది. కొత్త ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించింది. దీంతో సొంతింటి నిర్మాణానికి సాయం ఎప్పుడు అందుతుందోనని మండల వ్యాప్తంగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి పథకాల ద్వారా పలుమార్లు దరఖాస్తులను స్వీకరించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకాలను రద్దుచేసి మళ్లీ "ఇందిరమ్మ" ఇండ్లకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 12565 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి ఇంటి నిర్మాణానికి సరిపడా స్థలం ఉన్నా ఆర్థిక పరిస్థితులు సరిగా లేక ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. పరిశీలించిన దరఖాస్తుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో అధికారులు నమోదు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన దాదాపు పూర్తయిందని అధికార వర్గాలు వెల్లడించారు. ఈనెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారైనా పక్కా ఇండ్లు నిర్మించి, వారి సొంతింటి కల నెరవేరుస్తుందో.. లేదోననే, లబ్ధిదారులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

## టీడీపీ లో చేరిన మాజీ ఏఎంసి

### వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు

బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి... టీడీపీలో చేరి పార్టీ క్రియా శీలక సభ్యత్వం తీసుకున్న ధూపాటి భద్రరాజు..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో ఆదివారం తేదేపా రాష్ట్ర నాయకులు కేతినేని హరీష్, టీడీపీ మండల అధ్యక్షులు కూచుపూడి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజుని తేదేపా పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వాని%శీ%చడం జరిగింది.గతం లో రెండు సార్లు టీడీపీ మండల అధ్యక్షులు గా ధూపాటి భద్రరాజు పనిచేయడం జరిగింది. అని మరల తిరిగి మళ్ళీ ఇదే పార్టీ కి రావడం చాలా సంతోషంగా ఉంది అని తల్లాడ మండలం లో తెలుగు దేశం పార్టీ కి మళ్ళీ పూర్వ వైభవం రానున్నదని టీడీపీ నాయకులు కేతినేని హరీష్ అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు, దగ్గుల శివారెడ్డి, రావూరి రవిప్రసాద్, నారాపోగు. ప్రసాద్, నున్నా. రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ... పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 22.

మానవసేవే మాధవసేవ అనే నినాదానికి అర్థం చేకూర్చేలా పేదలకు సహాయం చేయడం హర్షింపదగ్గ విషయమని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని తొమ్మిదో వార్డు శనగపురంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సేవకులు పేదవారికి, వితంతువులకు, దివ్యాంగులకు నిత్యవసర సరుకులు, నూతన వస్త్రాలు అందించడం హర్షింపదగ్గ విషయమని కొనియాడారు. మానవత్వం తరిగిపోతున్న ఈ రోజుల్లో క్రైస్తవ సేవకులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , స్థానిక వార్డు కౌన్సిలర్ హరి సింగ్, సంఘ కాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపుతులనుఅశీర్వాదించిప జర్నలిస్టులు..



**ఖమ్మం/వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో జర్నలిస్ట్ షేక్ సుభాని మేనల్లుడు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు నూతన దంపతులైన మహమ్మద్ రఫీ షేక్ జరీనా ను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో తాంద్ర రమేష్, సూతకాని ప్రేమ్ చంద్ , గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జునరావు , సూతకాని శ్రీకాంత్ ,పోశం శ్యామ్ తదితరులు

## క్రిస్టమస్ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో

# నిత్యవసర సరుకుల పంపిణీ...



**ఖమ్మం /వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యావసర సరుకులను అందించారు . క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్టమస్ పండుగను ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలి అని తెలిపారు. క్రైస్తవులకు ముఖ్యమైన పండగ క్రిస్టమస్ అని ఏసుక్రీస్తు పుట్టిన రోజు ను క్రైస్తవులు పండుగ చేసుకుంటారని ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైందని యేసు జన్మించి ఇప్పటికీ రెండువేల సంవత్సరాల దాటిపోయిన ఆయనను కరుణారస మూర్తిగా దయా మూర్తిగా భావించి నిత్యం భక్తజనులు ప్రార్థన చేస్తారని తెలిపారు. క్రిస్టమస్ పండగ ను ఆనందంగా జరుపుకుంటారని శాంతి సంతోషం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని సాటి మనిషి పై దయా కరుణ జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితువు పలికారు ఆరు నెలల కాలంలో రెండు క్లబ్బులు కూడా ప్రజాసేవకు అంకితమై పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ కాప మురళీకృష్ణ లయన్స్ క్లబ్బుల సభ్యుల చేతుల మీదుగా నిరుపేదలకు నిత్యం సరుకులు పంపిణీ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకరరావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్బుల సెక్రటరీలు అబ్బూరి రమేష్ జాల పుల్లారావు కోశాధికారులు మరికంటి రాంగోపాల్ ఉయ్యూరి రామకృష్ణ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు చింతోజు నాగేశ్వరరావు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య గద్దె నీరజ గంగవరపు కిషన్ జాల మహాలక్ష్మి డాక్టర్ రవిచంద్ర, ఉంద్రు అజయ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ లాల్ స్టేడియంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు సోమవారం జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్జి 1జియం శ్రీ లలిత్ కుమార్ పరిశీలించారు. వేదిక వివిధ స్టాల్స్ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వేదిక ముందు కార్మిక కుటుంబాలకు వసతి సౌకర్యాలు తదితర ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఉన్నతాధికారులు ఎస్వో డిజిఎం గోపాల్ సింగ్ అధికారులు శ్రీనివాస్ వరప్రసాద్ సారంగపాణి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు ఆర్థిక సాయం ..





**ఖమ్మం/ వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మిఆర్థిక సాయంతో మరియు వైరా కి చెందిన మోదుగు రత్నకుమారి , వి రాజేశ్వరి అనే ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదమునకు గురి అయిన అజీమ్ కు వైద్య ఖర్చులకు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు అనేక మందికి కుట్టు మిషన్లు ట్రై సైకిల్స్ విద్యార్థులకు ఆర్థిక సహాయం నిరుపేద విద్యార్థులకు రాయితీ తో లాప్టాప్ లు కూడా అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మురళీకృష్ణ సభ్యుల చేతుల మీదుగా కుట్టుమిషన్లు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకరరావు, గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ జాల పుల్లారావు, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, డాక్టర్ రవిచంద్ర, గంగవరపు కిషన్ జాలా మహాలక్ష్మ, ఉంద్రు అజయ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రపంచం లోనే అతి పెద్ద పండుగ, ప్రభుయిన యేసు క్రీస్తు వారి జన్మదిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా స్థానిక డిపో లో ఆర్టీసీ డ్రైవర్ డేవిడ్ %డ% చిట్టి బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు ప్రతి సంవత్సరం లాగే ఘనంగా నిర్వహించారు.స్థానిక సి ఎస్ చర్చి సంగ కాపరి రేవ్ లక్ష్మణ్ జాకబ్ లోక రక్షకుడైన యేసు ప్రభు దైవ సందేశాన్ని అందించారు అనంతరం కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకకి ముఖ్య అతిథులుగా డిపో అధికారులు సంధ్య రాణి ట్రాఫిక్ ఎస్ఐ, హరి శేఖర్ లింగయ్య ఒలి మొహ్మద్ (హెడ్ గార్డ్ ) హాజరయారు.ఈ కార్యక్రమానికి అంజయ్య , ఆకాశ్ , ముస్తాక్ , అనిల్ , విద్యాకర్ , లత , కె కె రాజు , లక్ష్మణ్ , సారయ్య, అబ్రహాం, స్టీవెన్ , తిరుమల , యోహాన్, బూమయ్య , రాంచందర్ , టి కె స్వామి తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా భేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి.



**ఖమ్మం/వైరా డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 75 వసంతాలు పూర్తవుతున్న తరుణంలో అంబేద్కర్ ను తలుచుకోవడం కన్నా దేవుళ్లను తలుచుకుంటే పుణ్యం వస్తుందని పార్లమెంట్లో అంబెద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా భేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి డిమాండ్ చేశారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం సిపిఐ(ఎం) మహిళా శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మచ్చా మణి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని, మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని, మహిళలను వంటింటికి పరిమితం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. బిజెపి పాలనలో మహిళలపై లైంగిక వేదింపులు, దాడులు పెరిగాయని, రాజ్యాంగంలో మహిళల హక్కులు, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచబంటి విజయ, దుద్దుకూరి వీరమ్మ, దుద్దుకూరి సీతారావమ్మ, దొంతబోయిన నాగమణి, పోతగాని సరస్వతి, ఉమా, షేక్.జాన్బీ, కాంచన, జయమ్మ, మాధవి, శ్రీలత, కృష్ణవేణి, నాగమణి, భాగ్యలక్ష్మి, సైదమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామికి కాంగ్రెస్ నేతల ఘన నివాళులు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 22 అక్షరం న్యూస్**
సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ నేతలు కొనియాడారు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 10,వ వర్ధంతిని కాంగ్రెస్ కౌన్సిలర్లు మరియు నాయకులు కార్యకర్తలు వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్ మాట్లాడుతూ వెంకట స్వామి గారు 8 సార్లు ఎంపీగా గెలిచి అలాగే కేంద్ర మంత్రిగా పనిచేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కొరకై పార్లమెంటు పరిధిలోఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ద్వారా అందించారన్నారు అలాగే మారుమూల ప్రాంతాలకు రోడ్డుల సౌకర్యం కల్పించారు ముఖ్యంగా దేశంలోనే కార్మికులకు పెన్షన్ విధానాన్ని కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు అలాగే సింగరేణి కార్మికులు రిటైర్డ్ అయిన తర్వాత వారికి కూడా పెన్షన్ ఇచ్చే విధంగా సింగరేణి సంస్థ ద్వారా పోరాటాలు చేసి వారికి కూడా పెన్షన్ ఇప్పించిన ఘనత ఆయనకే దక్కిందని నిత్యం పేద ప్రజల కోసం తపించి పోయావారని ముఖ్యంగా విశాఖ ట్రస్టును స్థాపించి పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు కూర్చినందుకై బెంచ్ లను సమకూర్చారని అలాగే ఎన్నో గ్రామాలకు త్రాగు నీటి కొరకై ప్రజలు ఇబ్బందులను గ్రహించి బోర్లు వేయించి వారి తాగునీటి సమస్యను తీర్చారని తెలిపారుద.

ఇప్పుడు వారి తనయులు ఎమ్మెల్యేలుగా వారి మనుమడు ఎంపీగా ఉంటూ వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని వారన్నారు అలాగే మనం కూడా కాక వెంకట స్వామి ఆశలను ముందుకు పోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ పుష్పకళా శ్రీమాన్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్ మైనార్టీ నాయకులు సజ్జాద్ మసూద్ కాజా నదీమ్ కాంగ్రెస్ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ కొలిపాక సంపత్ గంగుల సంతోష్ బాలసాని సతీష్ విజయేందర్ రెడ్డి సంపత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతంగి కాలనీని సురక్షిత ప్రాంతానికి తరలించాలి

## - సీపీఎం డిమాండ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్ టి పి సి ప్రాజెక్టు కాంపౌండ్ను ఆనుకొని ఉన్న శ్రీ మాతంగి కాలనీవాసులు ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న సీపీఎం నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ప్లాంటు వలన తాము అనుభవిస్తున్న ఇబ్బందులను వివరించి సిపిఎం నాయకులకు వినతి పత్రం సమర్పించారు. తాము ఎన్టిపిసి యాజమాన్యానికి, ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్కు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చినామని అన్నారు ఫలితం తాము దుమ్ము ధూళి శబ్ద కాలుష్యాల మయంగా మారిన కాలనీలో నివాసం ఉండడం దుర్భరంగా మారిందని వారు వాపోయారు. తెలంగాణ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం నుండి ఉత్పత్తి దశకు చేరుకున్నప్పటి నుండి తమకు కష్టాలు తీవ్రతరమయ్యాయని, రాత్రిపూట సైరన్ మోతలతో, యంత్రాల శబ్దాలతో నిద్ర కూడా సరిగా పోలేని పరిస్థితి ఏర్పడింది. బొగ్గు, బూడిద ధూళి వల్ల ఇల్లు వాకిళ్లు అన్నీ కూడా అపరిశుభ్రంగా మారుతున్నాయి. కాలనీవాసులలో అనేకమంది రోగాల బారిన పడుతున్నారని వారు నాయకులకు వివరించారు. ఎన్టిపిసి వలన తీవ్ర ప్రభావానికి లోనై ఇబ్బందులు పడుతున్న తమను సురక్షిత ప్రాంతానికి తరలించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద తమకు నష్టపరిహారం చెల్లించి, అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించి ఇచ్చి ఎన్ టి పి సి యాజమాన్యం ఆదుకోవాలని వారు కోరారు. ఇప్పటికే ఇంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న మాకు తెలంగాణ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం జరుగుతుందనేది మరింత నరకప్రాయంగా మారే పరిస్థితి ఏర్పడనుంది. కావున తాము తమ కాలనీ తరలింపుకు చేసే ఆందోళన పోరాటాలకు సిపిఎం పార్టీ సహాయ సహకారాలు అందించాలని కాలనీవాసులు కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున హాజరైన పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి మాట్లాడుతూ మాతంగి కాలనీ వాసుల డిమాండు మేరకు. మాతంగి కాలనీ వేరే చోటకు తరలించి న్యాయం చేయాలని వారు చేసే న్యాయమైన పోరాటానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. తమ పార్టీ తరఫున కూడా ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి, ఎన్టిపిసి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇస్తామని వారు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాతంగి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారుపాక రమేష్, తిరుపతి రెడ్డి, జెట్టి రమేష్ భద్రయ్య, కాదాసి మల్లేష్ సుమారు 100 మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# రజక రిజర్వేషన్ సమితి మహాసభలను జయప్రదం చేయాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 22:**
తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర స్థాయి మూడవ మహాసభలను జయ ప్రదం చేయాలని టీఆర్ఎర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేష్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న జరిగే టీఆర్ఎర్ఎస్ మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గోపి, ఉల్లెంగుల రాములు. కోలి పాక రాములు, మండల సంఘం నాయకులు మరికుక్కల యాదగిరి, యాకయ్య,రామగుండం నరేష్, ఉమేష్, మహేష్, అనిల్, నర్సింహులు, మరి కుక్కల మధుసూదన్,సంతోష్ అయోధ్య, ప్రశాంత్ త దితరులు పాల్గొన్నారు



# తల్లాడలో ఘనంగా స్వర్గీయ పీవీ రావు 19వ వర్ధంతి..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నందు మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు కి 19వ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దామవరపు నరసింహారావు మాట్లాడుతూ పివి రావు ఐఏఎస్ క్యాడర్ కూడా లెక్క చేయకుండా మాలల హక్కుల కోసం ఎంతో కష్టపడి సుప్రీంకోర్టులో 2004లో వేసిన ఎస్సీ వర్గీకరణను కొట్టేసే విదంగా చేసిన ఘనత పివి రావుకు దక్కిందని చెప్పారు, మాలలను తక్కువ చేసి మాట్లాడే ఏ రాజకీయ నాయకులకైనా రాజకీయ భవిష్యత్తు లేకుండా మాలలు చేస్తారు ని అన్నారు, పివి రావు వర్ధంతి జయంతులు రాష్టంలో అన్ని జిల్లాలలో అన్ని మండలాల్లో జరుపుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు బండి బాలశౌరి ప్రధాన కార్యదర్శి కొండా జాన్, కార్యదర్శి కందుల నారాయణ, టౌన్ అధ్యక్షులు వేము అశోక్, టౌన్ సెక్రటరీ అమర్లపూడి స్లివరాజు సాతునూరి చిరంజీవి, తుమ్మల రవి, విజయ్, అమర్లపూడి రాకేష్, సాలె కృష్ణ, సాలె విష్ణు, సాలె కళ్యాణ్, సాలె మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని చౌరస్తాలో కాక వెంకటస్వామి, మాల మహానాడు నేత పివి రావు వర్ధంతి వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోనే మాల మహానాడు కార్యాలయంలో కాకా వెంకటస్వామి, మాల మహానాడు అధ్యక్షుడు పివి రావు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల ఎంప్లాయిస్ టీం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముక్క సుదర్శన్ మాట్లాడుతూ రిజర్వేషన్లను కొనసాగింపు ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్య భూమిక పివి రావు పోషించారు అని వారికి ఘన నివాళులు అర్పించడం మన బాధ్యత అనే ముఖ సుదర్శన్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ జిఎం పోస్ట్ పివి రావు కి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ దాన్ని తునప్రాయంగా వదులుకొని రిజర్వేషన్ల కొనసాగింపు విషయంలో పోరాటం చేసిన వ్యక్తి అని చాలామందికి ఈ విషయం తెలువకపోవడం బాధాకరమని వారు అన్నారు. అనంతరం రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు మాలెం మధు మాట్లాడుతూ కాకాజీ వెంకటస్వామి పి.వి.రావు వర్ధంతి రెండూ కూడా ఒకే రోజు రావడం గొప్పవిశేషం అని అన్నారు. వారిద్దరు కూడా రిజర్వేషన్లను సవ్యంగా ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యభూమిక పోషించారని వారికి నివాళులర్పించడం మన బాధ్యత మరియు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కాక జి వెంకటస్వామి కేవలం మాల కులానికే కాకుండా అన్ని కులాలకు సంబంధించినటువంటి పెన్షన్ స్కీం తీసుకొచ్చినటువంటి జనరల్ సెక్రెటరీమొట్టమొదటి వ్యక్తి అని మాలెం మధు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పిట్టల వెంకటే,సెకరెట్రీ నంది నాగేష్,మాల ఎంప్లాయిస్ జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేష్ లక్ష్మణ్ , సెక్రెటరీ కొండా కుమార్, అధికార ప్రతినిధి నరేష్ లింగమూర్తి మర్రి ఐలయ్య మొండయ్య దుబాసి సంజీవరావు దాసరి కృష్ణ, అందుగుల లింగయ్య శ్రీకర్ జుంచుపల్లిలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మాజీ మంత్రి వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 22 అక్షరం న్యూస్
పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కె.శివప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 10,వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# స్వర్గీయ ఈసం సురేష్ గారి నాలుగో వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 22(అక్షరం న్యూస్)**
గంగారం మండలంలో అణగారిన వర్గాల ప్రతినిధి అట్టడుగు పేదల పెన్నిధి గ్రామ మండల స్థాయిలో పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషిచేసి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా తన భార్యను మండల జెడ్పిటిసి గా గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చిన కీ // శే ఈసం సురేష్ అన్న గారి చిత్రపటానికి పూలమాలేసి నివాళుర్పించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య గారు, గంగారం మండలం అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు న్యూ డెమోక్రసీ మండల నాయకులు పుల్లన్న మండల మాజీ వైస్ ఎంపీపీ వీరభద్రపోతయ్య గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాదారపు కొమురయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండాగాని శ్రీధర్ యూత్ నాయకులు గిరగాని ప్రవీణ్ బొజ్జ సురేందర్ క్రాంతి సేవాలాల్ వారి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం



**రామగిరి(పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంతి (రిటైర్మెంట్) ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ నెల సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాలులో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. త్వరలో ఒక కమిటీ వేసుకుని విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై తీర్మానం చేసి సింగరేణి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని తీర్మానించారు.

# ఎమ్మెల్యే కడియంను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ ఎమ్మెల్యే



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 22 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జనగామ జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియ చేశారు ఈ సందర్బం గా సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కడియంతో మాట్లాడుతూ స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడంతో పాటు వారు వినతిపత్రం అందించారు. అందుకు కడియం స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోని నెలకొన్న ప్రజా సమస్యల పట్ల సానుకూ లంగా స్పందించినట్టు వారు తెలిపారు.కడియంను కలిసిన వారిలో సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,రఘునాథపల్లి మండల కార్యదర్శి కావటి యాదగిరి, సిపిఐ పార్టీ వివిధ మండలాల నాయకులు భువనగిరి కుమార్, యునుస్, బర్ల యాదగిరి,రాజు ఉన్నారు

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు..–నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు..**

**మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు..**

**డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు..**

**మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ రమణగుట్టలో సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)





ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లిఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# సిపిఎం జిల్లా కమిటీ లో భద్రాచలం పట్టణానికి దక్కిన ప్రాధాన్యత

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎంబి నర్సారెడ్డి..**

**కమిటీ సభ్యులుగా గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గంగా లు ఎన్నిక.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 22 /అక్షరం న్యూస్

:ఉద్యమాల గడ్డయిన భద్రాచలం పట్టణానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐఎం మహాసభలలో సముచిత స్థానం దక్కిందని చెప్పాలి. ఈనెల 20 21వ తేదీలలో ఇల్లందు పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎం మూడో మహాసభలో అత్యంత ప్రాధాన్యత గల నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియలో భద్రాచలం పట్టణానికి చెందిన ఎం. బి నర్సారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులుగా పార్టీ మాజీ పంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు జిల్లా కమిటీ సభ్యులుగా సున్నం గంగా జిల్లా కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి గడ్డం స్వామి బండారు శరత్ బాబు సున్నం గంగ లు మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంగా భద్రాచలం డివిజన్ ఉద్యమం నిర్మితమైందని అన్నారు. రెండు రోజులపాటు జరిగిన జిల్లా మహాసభలలో నూతనంగా ఏర్పడ్డ జిల్లా కమిటీలోకి భద్రాచలం పట్టణ ఉద్యమ చరిత్ర నేపథ్యంలో దక్కిన ఈ సముచిత స్థానానికి తగినట్టుగానే ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం పట్టణంలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి పోరాటాలను రూపొందించుకొని పార్టీకి పూర్వక తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇల్లందు పట్టణంలో జరిగిన రెండు రోజుల మహాసభలో భద్రాచలం ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలపాలని తీర్మానం చేశామని అదేవిధంగా పట్టణాన్ని ముప్పు నుండి కాపాడేందుకు కరకట్ట పునర్మించాలన్న మరో తీర్మానానికి ప్రతినిధులు ఆమోదం పలికారని తెలిపారు. ఈ తీర్మానాల అమలు కోసం దశ వారి పోరాటాలకు పార్టీ ప్రణాళికను రూపొందిస్తుందని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీలు భద్రాచలానికి దక్కిన సముచిత స్థానానికి అభ్యుదయ భావాదులు వామ పక్షవాదులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పరకాల ఎమ్మెల్యే నివాసంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



హన్మకొండ జిల్లా /భవాని నగర్ /అక్షరం న్యూస్ :

హన్మకొండ , భవానినగర్ లోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి చే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో జరిపాడు.స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారుమోగింది ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం మరియు అయ్యప్పమాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.అయ్యప్ప పడిపూజ ముగిసిన వెంటనే పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసాడు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభివందనాలు చేసారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గున్నారు.

# అజీర్తి నుంచి తక్షణ ఉపశమనం పొందాలా?

## – ఈ పండు ముక్కలు కాసిన్ని తింటేసరి



అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, బయటి ఆహారం ఎక్కువగా తినడం వల్ల అజీర్తి సమస్య తలెత్తుతుంది. సాధారణ గ్యాస్–గుండె మంటతో కడుపులో విపరీతమైన నొప్పి బాధిస్తుంది.ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలహీనపరుస్తుంది. యాంటాసిడ్లు ప్రతిసారీ తీసుకోలేం. ఈ సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందాలంటే పండిన బొప్పాయిని తినాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.పండిన బొప్పాయిని రోజూ తింటే ఎలాంటి హాని జరగదు. బదులుగా ఈ పండు ఏవైనా జీర్ణ సంబంధిత సమస్యలు ఉంటే ఉపశమనం కలిగిస్తుంది. పండిన బొప్పాయి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పండిన బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఈ ఎంజైమ్ ప్రోటీన్‌లను చిన్న పెప్టైడ్‌లు, అమైనో ఆమ్లాలుగా విభజించడంలో సహాయపడుతుంది. ఇవి ఆహారం సులభంగా జీర్ణమై పోషకాలను శరీరం గ్రహించేందుకు ఉపయోగపడతాయి.పండిన బొప్పాయిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఈ పండులో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటి పోషకాలు అధికమొత్తంలో ఉంటాయి. ఈ పండు మలాన్ని మృదువుగా చేయడంలో సహాయపడుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. పండిన బొప్పాయిలో విటమిన్ సి, ఇ, బీటా కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణాశయంలో మంటను తగ్గించి, అల్సర్, గ్యాస్ట్రైటిస్ వంటి వ్యాధులను నివారిస్తాయి. పేగు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయి.పండిన బొప్పాయిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను హైడ్రేట్ గా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి హైడ్రేషన్ చాలా అవసరం. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో, దాని నుంచి పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. బొప్పాయికి ఆల్కలీన్ స్వభావం ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయిలను సాధారణీకరించడంలో సహాయపడుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట, గొంతు చికాకు వంటి సమస్యలను నివారిస్తుంది. పండిన బొప్పాయిలో కోలిన్, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇవి శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలుగా పనిచేస్తాయి. పండిన బొప్పాయి తినడం వల్ల పేగు మంట తగ్గుతుంది. అదనంగా అనేక వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తుంది.

# పోషకాల పవర్‌హౌస్‌తో ఇక తిరుగుండదు..

## –డైలీ ఒకే ఒక్క ఉసిరికాయ తింటే ఏమవుతుందో తెలుసా..?

పోషకాల గని ఉసిరి.. దీనిలో ఎన్నో ఔషధగుణాలు దాగున్నాయి. ఆమ్లాను విటమిన్ సి పవర్ హౌస్‌గా పరిగణిస్తారు. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.అందుకే.. ఉసిరిని అత్యంత శక్తివంతమైన పండ్లలో ఒకటిగా పేర్కొంటారు. అనేక వ్యాధులను నయం చేయడానికి ఇప్పటికీ ఆయుర్వేదంలో ఉసిరిని వినియోగిస్తారు. ఉసిరి రుచి పుల్లగా వగరుగా ఉన్నప్పటికీ.. ఇది అద్భుతమైనదని తప్పనిసరిగా తినాలని వైద్య నిపుణులు చెబుతుంటారు. రోజూ ఒక ఉసిరికాయ తినడం వల్ల అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చంటున్నారు. రోజూ ఉసిరికాయ తినడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..వాస్తవానికి, ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బలమైన రోగనిరోధక శక్తి జలుబు, జ్వరం, ఫ్లూ వంటి చిన్న వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అదనంగా, ఇది గాయాలను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది.రోజూ ఒక్క ఉసిరికాయ తినడం వల్ల మన శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి.. దీన్ని మనం రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.. ఇంకా వ్యాధులను దూరం చేసుకోవచ్చు. అయితే.. పరగడుపున దీనిని తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు..రోజూ ఒక్క ఉసిరికాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: ఉసిరిలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది సరైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇంకా మలబద్ధకం సమస్యను దూరం చేసి పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.కంటి చూపును మెరుగుపరుస్తుంది: ఉసిరిలో విటమిన్ ఎ కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇది కళ్ళకు చాలా ముఖ్యమైనది. ఉసిరికాయను రోజూ తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.. కంటిశుక్లం వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.జుట్టు మందంగా–మెరిసేలా చేస్తుంది: ఉసిరికాయ జుట్టుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు పోషణనిచ్చి అవి రాలిపోకుండా చేస్తాయి. అంతేకాకుండా, ఇది జుట్టును మందంగా, బలంగా, మెరిసేలా చేస్తుంది.బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది: ఆమ్లా కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. ఇందులోని పీచు మీకు త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది.. ఇంకా ఇది మీరు తక్కువ తినేలా చేస్తుంది.. ఫలితంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.ఉసిరికాయను ఎలా తినాలి?

ఉసిరికాయను అనేక రకాలుగా తినవచ్చు. మీకు కావాలంటే పచ్చిగా తినవచ్చు. లేదా జామ్, చట్నీ లేదా జ్యూస్ తయారు చేసుకోని తీసుకోవచ్చు.. అయినప్పటికీ, గరిష్ట ప్రయోజనాల కోసం పచ్చి ఉసిరి తినడం ఉత్తమమైనదిగా పరిగణిస్తారు.



# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపై సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

జహీరాబాద్ పట్టణంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ మరియు బుద్దిస్ట్ సొసైటీ నాయకులు పూలమాలలు సమర్పించి బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించి కేంద్ర హెూం శాఖ మంత్రి పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నాయకులు మాట్లాడుతూ ఈ దేశానికి అహర్నిశలు కృషిచేసి దేశ స్వతంత్ర ఉద్యమంలో మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని బ్రిటిష్ వారికి అంబేద్కర్ మేదస్సుతో ఒప్పించి దేశానికి స్వతంత్రం రావడానికి కీలకపాత్ర వహించిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ కమిటీ లో ఉన్న సభ్యులు వారి వారి వ్యక్తిగత కారణాలవల్ల కొందరు రాజధానికి దూరంగా ఉండడం మరికొందరు వ్యాపారంలో బిజీగా ఉండటంతో రాజ్యాంగ భారమంతా అంబేద్కర్ పైనే పడడంతో వారు ప్రపంచంలో ఉన్న అన్ని రాజ్యాంగాలను చదివి, అన్ని మాత గ్రంధాలను చదివి భారతదేశ భిన్న సంస్కృతుల దేశం ఈ దేశంలో అనేక కులాలు అనేక మతాలు అనేక ప్రాంతాలు అనేక భాషలు అనేక తెగలు ఇలా ఎన్ని ఉన్నా భిన్నత్వంలో ఏకత్వంగా ఈ దేశాన్ని ముందుకు నడిపించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఆహార నిశలు కృషిచేసి భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కును కల్పించి ఈ దేశంలో ధనిక బీద ఆడ మగ అనే భేదం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించి చట్టసభలకు వెళ్లి అవకాశాన్ని కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అలాంటి అంబేద్కర్ చూపిన మార్గంలో వెళు_న్న దేశాలు ప్రపంచంలో వీటోపార్లో ఉండడం చూస్తూనే ఉన్నాం అని వారన్నారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జన్మదినాన్ని వరల్డ్ నాలెడ్జ్ డే గా ప్రకటించడం అది భారతజాతికే గర్వకారణం అని నాయకులు మాట్లాడడం జరిగింది. అంత గొప్ప మహనీయునిపై రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంలో అమీషా అంబేద్కర్ పేరు బదులుగా దేవుని పేరు స్మరిస్తే స్వర్గానికి వెళ్తారని కించపరచడం అది యావత్ జాతి ప్రజలను కించపరచడమేనని వారు మాట్లాడడం జరిగింది. వెంటనే పార్లమెంట్ సాక్షిగా మీడియా సాక్షిగా ఈ దేశ ప్రజలకు అమీషా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారిచరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతా సైనికుల నాయకులు మరియు బుద్ధిస్తు సొసైటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అమిత్ షాకు వ్యతిరేక నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు అక్కడ నుండి టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 22/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆదివారం ఎమ్మెల్యే మదన్మోహ న్ సీఎంఆర్ఎఫ్ చెక్కులనుఅందజేశారు ని యోజకవర్గంలోనిరాజంపేటమండలంఎల్లా రెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కుగురై మొకిరె ఎల్లయ్య మృతి చెందగా అ తనిభార్యమంజులకు 5 లక్షలచెక్కును అం దజేశారుఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఇటీవల వి ద్యుత్ షాక్ కు గురైపెద్దాపురంరాజు మృతి చెందగామృతుడితల్లి కాషమ్మకు5లక్షల చె క్కునుఅందజేశారుఈకార్యక్రమంలో ని యోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు

## జాతర (సట్టి) ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్





సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

జహిరాబాద్/హుగ్గెల్లి: హుగ్గెల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి (సట్టి) జాతర మహెూత్సవాల సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ స్వామి, అమ్మవార్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంత సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గారు మక్సుద్,కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు, ఎఎంసి డైరెక్టర్లు కిషన్ రాథొడ్, వంశీ రాజ్ ,మొయిజ్, గౌస్ భాయ్ భాయ్, సంపత్ కుమార్ , సోహేల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో రేలింగ్ పై నుంచి కింద పడి విద్యార్థి మృతి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ (మం) బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో విద్యార్థిని మృతి మృతిచెందింది. శనివారం రాత్రి గురుకులం రెయిలింగ్ నుంచి జారిపడ్డ 9వ తరగతి విద్యార్థిని సాధియా(14). తీవ్రంగా గాయపడడంతో జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేశారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి బాలిక ప్రాణాలు కోల్పోయింది.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సీఎం కప్ 2024 ఆటల పోటీల్లో పోటీ చేసిన - ఝరాసంగం మోడల్ కళాశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఇస్మాయిల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి కరాటే పోటీలలో అదే కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న స్నేహ రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తేనావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థి రాణించాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 22/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదివారం పలుబాధిత కుటుంబ సభ్యులనుపరామర్శించారు మార్కెట్ కమి టీ డైరెక్టర్ అన్నాసాగర్ గ్రామానికి చెందిన గంగారెడ్డి సతీమణి ఇటీవలమృతిచెందగా అతని కుటుంబసభ్యులను పరామర్శించా రు గంధారి మండల కేంద్రంలోని జువ్వాడి గ్రామానికిచెందినకాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిలు కుమారుడు మృతి చెందిన విష యంతెలుసుకొనిఅతనికుటుంబ సభ్యుల నుపరామర్శించికుటుంబసభ్యులకు ధైర్యా న్ని కల్పించారు అనంతరం గాంధారిమాజీ జడ్పిటిసి తానాజీరావు మాతృమూర్తి మృ తిచెందిన విషయం తెలుసుకొని అతని ఇంటికివెళ్లి పరామర్శించారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీనాయకులుకార్యకర్తలు ఉన్నారు

## మానవత్వం చాటుకున్న శాసనసభ్యుడు..



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

మానవత్వం చాటుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పలు వివాహ వేడుకల్లో పాల్గొని వస్తున్న క్రమం లో మార్గ మధ్యం లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళలను చూసి వెంటనే ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రి సుపెరిండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ,సిఐ తో సరైన దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేల చేయాలని సూచించారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### ముఖ్య అతిథులు గా బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు మరియు ఝాన్సీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ %యిజూ% ఫౌండేషన్ చైర్మన్ సీనియర్ నాయకులు జ్యోతి పండాల్ హాజరై లోక రక్షకుడు ఏసుప్రభువు పుట్టినరోజు వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుచుకోవాలని అన్నారు.. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో నాయకులు అప్సర్ దిల్దార్ అంజలి ఝాన్సీ ప్రవీణ్ కుమార్ ప్రజ్వల్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ మైనార్టీ హాస్టల్ లో విద్యార్థి మృతి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గములోని బూచినెల్లి వద్ద ప్రభుత్వ మైనార్టీ హాస్టల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకుని హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసి ప్రమాద వివరాలను ఉపాధ్యాయులను మరియు విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్న జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ సందర్బంగా శాసన సభ్యులు మానిక్ రావు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రెసియా ప్రకటించి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సహకార సంఘ సభ్యుని కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సహాయం

### సొసైటీ తరపున అందించిన పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి , వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 22 (అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి యొక్క సభ్యుడైన కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల నర్సయ్య ఇటీవల మరణించినందున అతని కుటుంబ సభ్యులకు ప్రాథమిక సహకార సంఘం చొప్పదండి చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం లు సొసైటీ తరపున పదిహేను15,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. సంఘ డైరెక్టర్ సత్తు నర్సయ్య , రైతులు సత్తు తిరుపతి సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పేకాట రాయుళ్లు అరెస్ట్



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహీర్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

సంగారెడ్డి: కోహీర్ మండల పరిధిలోని మని యార్పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో కోహీర్ పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీస్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం వారి నుంచి రూ. 10,400, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందుతులను పోలీస్ స్టేషన్కు తరలించారు.

# శివాలయాన్ని దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి : దప్పు అర్జున్

- తప్పు జరగనప్పుడు నూతన కమిటీ ఎందుకు వేయడం లేదు..?
- ఆలయంలో జరుగుతున్న అవినీతిపై దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తాము.
- 15 సంవత్సరాలుగా ఒకటే కమిటీ ఎందుకు.?
- శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఏర్పాటు చేయండి : అర్జున్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 22 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో అవినీతి, అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గుడికి వస్తున్న ఆదాయంలో నీకెంత, నాకెంత అనే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.



ఆలయం అభివృద్ధి కోసం భక్తితో భక్తులు దానధర్మాలు చేస్తుంటే గత 15 సంవత్సరాల నుంచి గుడిలోని బడాబాబులు గుడికి వచ్చిన ఆదాయాన్ని దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకెంతకాలం దోచుకు తింటారంటూ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దప్పు అర్జున్ మాట్లాడుతూ.. ఆలయంలో అవినీతి రోజురోజుకు మితిమీరి పోయిందని అన్నారు. గత 15 సంవత్సరాల నుంచి గుడిలో బడా బాబులు అందిన కాడికి దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా దేవుడి ఆదాయాన్ని దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లేకపోతే దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని వివరించారు.

# నక్క శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణిత ప్రతిభా పరీక్ష - 2024

**కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి**

**లిశాసన మండలి సభ్యులు రఘువత్తం రెడ్డి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.**




డిసెంబర్ 22/అక్షరం న్యూస్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల అయినా ఈరోజు హయత్ నగర్ %ూ్లానూ% ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో హయత్ నగర్ %ూ్లానూ% ఉన్నత పాఠశాలలో ఈ గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా %uవీఖీ% రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ , %uవీఖీ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కూకుడాల యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథులు రఘువత్తం రెడ్డి మల్‌రెడ్డి రాంరెడ్డి పరీక్షలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గణిత ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థుల గణితాభిరుచిని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల కృషిని గౌరవించడానికి, గణిత ప్రాముఖ్యతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఒక ఉత్తమ వేదికగా నిలుస్తుందన్నారు.

ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మరింత అనుభవజ్ఞులు మరియు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.




తాను హయత్ నగర్ ఎంపీపీగా ఉన్న సమయంలో ఈ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండే విధంగా అభివృద్ధి చేయడానికి నూతన గదులను నిర్మించి పాఠశాల దశను మెరుగుపర్చినట్లు గుర్తు చేశారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి విద్యాభివృద్ధి కోసం తమ సంపూర్ణ మద్దతును అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల %uవీఖీ% అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గణితాభిమానులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులుబీ కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ శివ కుమార్, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, బద్దుల వెంకటేష్ యాదవ్, పన్యాల జైపాల్ రెడ్డి, జేబీ గౌడ్, భాను, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇబ్బందులు ఉండవండి!!

- **తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియమ్మ!!**
- **సారే రావాలి-కారే కావాలంటుంది తెలంగాణ పల్లెల్లో!!**

డిసెంబర్ 22/అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు తిప్పి కొట్టి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు, పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ మూడోసారి కూడా మళ్లీ సారే కావాలంటుంది తెలంగాణ పల్లెలో మన కారే కావాలంటుంది తెలంగాణ పల్లె లో మరోపక్క అధికార దాహం కోసం ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం ఇచ్చి నష్టపోయిన కాంగ్రెస్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బందులు ఉండవండి! తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ అనే సంకల్పంతో టిఆర్ఎస్ ,వర్సెస్ కాంగ్రెస్, పోటాపోటీగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడి చివరకు 10 సంవత్సరాల కాలం పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీని ఓడించి ఇంద్రమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలమైన కూడా ఇందిరమ్మ రాజ్యం లేదు ఇంద్రమ్మ పథకాలు లేవు, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాకర్ష పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇవ్వడానికి ప్రధాన కారణం కేంద్రంలో




కూడా బిజెపి ప్రభుత్వం కుప్పకూతుందని భావించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన కాశీ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర ఫలితంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని భావించిన ఆ పార్టీ తెలంగాణలో అమలు కాని హామీలు ఇవ్వడం జరిగింది, ఎన్నికల తర్వాత కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని అష్టకష్టాలతో ఓడించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక తలలు పట్టుకుంటుంది, ఉచిత 6 గ్యారెంటీ పథకాలు, 2 లక్షల రూపాయల రుణమాఫీ, అంతకంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతుల రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది, అంతేకాక రైతు భరోసా ఎకరాకు 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి ఇవ్వలేదు, ఈ విధంగా ఏ పథకం చూసిన గందరగోళంలో కొట్టుమిట్టాడుతుంది, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కూడా, ఇంటింటి సర్వే కార్యక్రమం పేరుతో కాలయాపన చేస్తుందని ఇది కూడా సాధ్యం కాదని ప్రజలు భావిస్తున్నారు, అంతా బాగున్నప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని మాయమాటలతో గారడి చేసి మాయ మంత్రాల తో ప్రజలను మోసం చేస్తున్న సంగతి అందరికి తెలిసిన విషయం, ఇది ఇలా ఉన్నప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇది తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టి కేసీఆర్ అమర నిరాహార దీక్ష, సకల జనుల సమ్మె, రాష్ట్ర దిగ్బంధం, రాస్తారోకోలు, తో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించడం వేలాదిమంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను బలి తీసుకున్న సందర్భంలో అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పార్లమెంటును తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి తెలంగాణను ప్రకటించడం జరిగింది, అయినా తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ ను ఈ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా రెండో ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం గర్వకారణం, మూడోసారి జరిగిన ఎన్నికల్లో కన్ను లొట్ట పడ్డట్టు కాంగ్రెస్ అష్ట కష్టాలతో 64 శాసనసభ స్థానాలు గెలుపొంది అధికారంలోకి వచ్చింది,

## మల్లికార్జున్ స్వామి జాతర ఉత్సవాలో పాల్గొన్న నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్

జహీరాబాద్ మండలం హుగ్గేల్లి గ్రామంలో వెలసిన భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి వారి జాతర మహెూత్సవం సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకునీ ప్రజలందరినీ చల్లగా చూడాలని అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. దర్శించుకున్న వారిలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి . నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎంజీ రాములు, బుగ్గేల్లి గ్రామ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ వి.రాములు, మాజీ ఎంపీటీసీ ఆనేగుంట %ూ%. నాగిశెట్టి, సి డి సి డైరెక్టర్ జి.మల్లారెడ్డి, కే. సుభాష్ రెడ్డి,మల్చల్మే సొసైటీ ఉపాధ్యక్షులు ఇమాం పటేల్, కొత్తూరు మాజీ సర్పంచ్ జగన్ మోహన్, మరియు గ్రామ నాయకులు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలకుహాజరైన మాజీఎమ్మెల్యే జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్ 22/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో గాం ధారి మండల గండివేట్ గ్రామ మాజీ ఎంపీ టీసీ కిష్టాగౌడ్ కుమార్తె వివాహానికి ఎల్లారె డ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజ రై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలం ధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్, సొసైటీ చైర్మన్ లు నర్సింలు పటేల్ సాయి లుసాయిరాం ముదాంసాయిలుబుచ్చయ్య నాగం సురేందర్ శ్రవణ్ కుమార్ ( రాజు) అ రవింద్ గౌడ్ బబ్లూ గండివెట్ అషు నాగ య్య పాల్గొన్నారు

## అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**మాజీ ఎమ్మెల్యే జజాలసురేందర్ ఆధ్వ ర్యంలో భారాసలో చేరిన కాంగ్రెస్ బిజెపి నాయకులు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 22/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకిభారీషాక్ తగిలింది నాగిరెడ్డి పేట్ మండలంలోనివాడి గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది నాయకులుకార్యకర్తలుమాజీఎమ్మెల్యేజాజాలసురేందర్ సమక్షంలో నాగిరెడ్డిపేటమండల బీఆర్ఎస్అధ్యక్షుడుగుర్రాలకిష్టయ్య ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో కి చేరారు పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారుఈ సందర్భగామాజీ ఎమ్మె ల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందని అన్నారు ఇ ప్పటివరకు నియోజకవర్గంలోఎలాంటి నూ తనఅభివృద్ధిపనులు మంజూరుచేసినదా ఖలాలులేవనీ ఆరోపించారు కాంగ్రెస్ ప్రభు త్వంలో అరెస్టులుచేసి జైలుకు పంపే ప్రయ త్నాలుమాత్రమే జరుగుతున్నాయని ఎద్దే వాచేసారురానున్నస్థానిక సంస్థలఎన్నికల వరకుకాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడుచుకుపో తుందని కాంగ్రెస్ పార్టీపతనానికి నేటితో ప్రారంభంఅయిందనిఆయన అన్నారు

## బీజెయంసి శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా నాగేష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 22 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కాలనీ నూతన అధ్యక్షుడు నాగేష్ అన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మొత్తం కాలనీలో 183 మంది ఓటర్లు ఉండగా అందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఇందులో నాగేష్ కు 112 ఓట్లు రాగా 69 ఓటు సాధించిన మురళి పై గెలుపొందారు. మొత్తం 43 ఓట్ల మెజారిటీతో నాగేష్ విజయం సాధించారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారానికి అందర్నీ కలుపుకొని పనిచేస్తామని అన్నారు. ఎన్నికల్లో మద్దతు తెలిపిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గం పాత కార్యవర్గం సభ్యులతో సమన్వయం చేసుకొని అభివృద్ధికి చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా రాజగోపాలాచార్యులు, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు వ్యవహరించారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమావేశం



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

)యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి దిశ నిర్ధేశం చేసిన రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా అమిత్ షా మాట్లాడారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు.ఎంమన అందరికి పదవుల వచ్చాయంటే అది అంబేద్కర్ గారి బిక్ష అన్నారు.ఈ అసెంబ్లీ లో 37 గంటలు 8 బిల్లులను ప్రవేశపెట్టమని అన్నారు.. ప్రతిపక్షాలు వ్యవహారించిన తీరు బాధకరమన్నారు.సంక్రాంతి కానుకగా రైతు భరోసా ఇస్తామనడం చాలా సంతోషమన్నారు.ఆలేరు నియోజకవర్గంలో 120చెరువులను నింపామన్నారు.గత పదేళ్ళలో ఆలేరు అభివృద్ధి జరగలేదని,మోత్కూపల్లి నర్సింహులు తరువాత ఇప్పుడు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## హనుమంతుపురి పంచముఖ హనుమాన్ దేవాలయంలో 1001 మంది మహిళలతో కోలాటం

ప్రపంచ రికార్డు కోఆర్డినేటర్ ఎల్వి రమణ

హనుమంతపురికి గిన్నిస్ బుక్ రికార్డు

కోలాట బృందానికి దక్కిన అరుదైన గౌరవం





హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

మండలంలోని కొప్పూర్ హనుమంతపురి(గద్దెల బండ) పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఆదివారము 1001 మందితో కోలాటం ఘనంగా జరుపుకున్నరు ,ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కాసం రమేష్. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి , వంగ రవీందర్ భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి, కొత్తకొండ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా , అశోక్ ముఖర్జీ గద్ద సమ్మయ్య గద్ద రాజమౌళి గద్ద సంపత్ అంచూరి సదానందం రావుల రమేష్ సర్పంచ్ రవీందర్ పంజాల సదయ్య ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ భీమదేవరపల్లి ఎస్సై సాయిబాబా. వంగర ఎస్సై దివ్య. హసన్పర్తి ఎస్సై దేవేందర్. వేలేరు ఎస్సై సురేష్. ఆంజనేయ సుప్రభాతం రాసిన రచయితనారోజు రాజమౌళి హుస్నాబాద్. గాదే రాధిక శ్రీనివాస్ హుజురాబాద్ చైర్ పర్సన్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్ రావు. నడిపెల్లి ప్రభాకర్ రావు. దూలం సుధాకర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం పూజారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటం పాటలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు

## బూత్ కమిటీ బిజెపి అధ్యక్షుల ఎన్నిక





హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

చిట్యాల మండలం లోని గుండ్రంపల్లి లో ఆదివారం బీజేపీ మండల ఇంచార్జ్ పీక వెంకన్న ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామంలోని 62,63,64 బూత్ ల లో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. 62 వ బూత్ అధ్యక్షుడు గా సోమగోని నరసింహ, 63వ బూతు అధ్యక్షుడిగా రాచకొండ నరేష్, 64 వ భూత్ అధ్యక్షుడుగా మైల్ల పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోడిగే లక్ష్మయ్య, ఓబిసి మోర్చా నాయకుడు పెద్దగోని ఆంజన్, బీజేవైఎం నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ గరిషే నరేష్, పాపని వాసుదేవ్, రాచకొండ మల్లేష్, సిందం లింగస్వామి, నిల నరసింహ, బస్సు నరసింహ, నల్లగంటి సైదులు, రమేష్, అంజయ్య, అరవింద్, సురేష్,వెంకటేష్ హరికృష్ణ, మహేష్, తుదితరులు పాల్గొన్నారు.

## టీయూజేసీ ఆధ్వర్యంలో కళాకారుల హక్కుల సాధనకై ఆట పాట



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

బాగ్ లింగం పల్లి ,ఓంకార్ భవన్ లో ఆదివారం కళాకారుల హక్కుల సాధనకై ఆట పాట కార్యక్రమాన్ని టీయూజేసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకళాకారులకు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారులది కీలకమైన పాత్ర అని అన్నారు. కళాకారులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉదన్నారు, కళాకారుకులు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. రాష్ట్రలోని పలు ప్రాంతాల నుండి తరలి వచ్చిన కళాకారుల ఆట పాటల ప్రదర్శనల ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కోశాదికారి చంద్రశేఖర్, షేక్ షా వలి,గంటి చంద్రుడు, మోహన్ బైరాగి, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ఫర్ అదర్స్



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

కర్నూలు నగరంలోని వడ్డెగేరిలో జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ కోల్స్ అకర్ మాన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఫర్ అదర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవ.జాషువ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు జీవిత బోధనలను తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందస్తుగా కేక్ కటింగ్, క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈసందర్భంగా జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ జీ. రవికుమార్ క్రిస్మస్ అనగ ఇచ్చుట అని తెలియజేసి కార్యక్రమానికి వచ్చిన మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జీ. రవికుమార్ తో పాటు సింగర్ మణిక్యరాజు, పీ. సోల్మన్, సుదీర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్ట్ బస్సును వెనుక నుండి డి కొట్టిన కారు మహిళ మృతి..



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, శ్రీశైలం వెళ్లే రహదారిలో గల మల్లికార్జున నగర్ సాల్ ఫీర్ హెూటల్ వద్ద ఆదివారం వేకువ జాము న నాలుగు గంటల సమయంలో మధ్యప్రదేశ్ నుండి శ్రీశైలం వెళ్తున్న టూరిస్ట్ బస్సును కర్నూలు నుండి శ్రీశైలం వెళ్తున్న సుజుకి ఎక్సెల్ సిక్స్, బి ఎస్ సిక్స్ స్మార్ట్ హైబ్రిడ్ కారు వేగముగా టూరిస్ట్ బస్సును వెనుక నుండి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మహిళ మృతి చెందింది.

క్రిస్మస్ పండుగ సందర్భంగా కర్నూల్ లో నూతన దుస్తులు కొనుగోలు చేసి శ్రీశైలం క్రమములో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వంకే.మల్లిక (28), మృతి చెందగా భర్త మురహరి బాబురావుకు,కుమార్తె జోషికకు స్వల్ప గాయాలు అయ్యాయి, మృతి చెందిన వంకే మల్లిక మృతదేహాన్ని పెద్దదోనాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాల కు తరలించి. వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మృతురాలు వంకే మల్లిక శ్రీశైలం దేవస్థానంలోని వైద్యశాలలో నర్సు గా పని చేస్తున్నట్టు సమాచారం. పెద్ద దోర్నాల ఎస్సై. వి మహేష్ సెలవులో ఉండడంతో, పెద్దారవీడు ఇన్చార్జి ఎస్.ఐ. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వంకే. మల్లిక మృతదేహాన్ని మార్కాపురం ప్రభుత్వ వైశాలకు పోస్టుమార్టం కొరకు తరలించారు.

## పారిశ్రామిక రంగానికి తొలి అడుగులు

- కుటీర పరిశ్రమల నుంచి కార్పొరేట్ స్థాయికి
- ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం
- స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యసాధనకు కృషి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ సదస్సులో మంత్రి సుభాష్



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని,స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యసాధన దిశగా కృషి చేసి ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.రామచంద్రపురంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ నినాదంతో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగింది. తొలుత ఈ సమావేశాన్ని మంత్రి సుభాష్,జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావులు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర%శీ%లో తొలిసారిగా రామచంద్రపురం నియోజవర్గంలో చేపట్టిన సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుద్యోగం నిర్మూలించి, వారిలో ఆత్మ స్థైర్యం నింపేందుకు తొలిమెట్టు పడిందని అన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ -2047 లక్ష్యంగా ఈ అవగాహన సమావేశం రామచంద్రపురం నుంచి మొదలు పెట్టడం జరిగింది అన్నారు. కోనసీమ పరిశ్రమలు స్థాపించడానికి అనువైన ప్రాంతం అని, వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ ల స్థాపనకు అనుకూలంగా ఉన్న ప్రాంతమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే మా లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ ఎంఇ ల ద్వారా సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందించి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. తనకు రాజకీయాలు కొత్త ఏమో కానీ, సేవా తత్వానికి, మానవత్వానికి మాత్రం పాతవాడినేనని, గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నా అన్నారు. నన్ను నమ్మి గెలిపించిన రామచంద్రపురం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి వారి బాగు కోసం, కష్టపడి పని చేస్తానన్నారు. రామచంద్రపురంలో ఉద్దండ నాయకులను కాదని నన్ను గెలిపించిన రామచంద్రపురం ప్రజలకు సదా రుణపడి ఉంటానన్నారు. చిన్న పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి పార్టీల ప్రమేయం లేకుండా సాయం చేస్తానన్నారు. అలాగే తనకోసం కష్టపడిన కార్యకర్తల ఉన్నతికి కృషి చేస్తానన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహకరించి, బ్యాంకు రుణాలు కూడా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పెట్టుబడిదారులను కూడా తీసుకొస్తాం...సంకల్పంతో రండి మీ బాధ్యత మేము తీసుకుంటాం.. పరిశ్రమలు స్థాపిద్దాం అని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమను అభివృద్ధి చేసేందుకు మంత్రి సుభాష్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త ను తయారు చేసే ప్రక్రియలో తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. ఎంఎస్ఎంఇ అవగాహన కోసం రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్రపురంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఇదే తరహాలో ప్రతి నియోజకవర్గంలోనూ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. తన ప్రజలకు మేలు చేయాలని మంత్రి సుభాష్ ఆరాటపడుతుంటారని అన్నారు. గతంలో ఉన్న ఈసీ ఆఫ్ డూయింగ్ ని కూటమి ప్రభుత్వం స్పీడ్ అప్ డూయింగ్ గా మార్చి వేగవంతంగా సేవలు అందేలా కృషి చేస్తుందన్నారు. కోనసీమ జిల్లాలో యువత ఉత్సాహంతో ఉన్నారని వారికి చేయూతనిస్తే ముందుకు దూసుకుపోతారన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా నిరుద్యోగులైన యువతీ,యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామీకరణ విధానం, ప్రభుత్వం అందించే స్కీముల కోసం అవగాహన కల్పించడం పట్ల మంత్రి సుభాష్ చర్యలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, రెవెన్యూ డివిజనల్ అధికారి డి.అఖిల,వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చా రావు, తహసిల్దార్ ఎం సావిత్రి, డాక్టర్ ఆశ్లేష, కూటమి నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు, యువతీ,యువకులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళ రెడ్డమ్మ రేకులు నివాసం కూల్చివేత....



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, మొగరాల పంచాయతీ, మొగరాలలో నివాసం ఉంటున్న రెడ్డమ్మ రేకుల ఇల్లును కొంతమంది ఆదివారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో దౌర్జన్యంగా కూల్చి వేశారు.ఒంటరి మహిళ అని చూడకుండా భయభ్రాంతులకు గురిచేసి ఇల్లు కూల్చివేత...బాధితురాలు రెడ్డమ్మ న్యాయం చేయాలని పాకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పాకాల పోలీసులు కేసు నమోదు చేసి,వారిని బైండోవర్ చేసుకున్నారు.

## కే ఐజాక్ జాన్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

ప్రేమ తత్వమే క్రీస్తు మార్గమని ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని సిఎస్ఐ కృష్ణ గోదావరి అధ్యక్ష ఖండ ప్రాపర్టీస్ సెక్రటరీ, డీనరీ చైర్మన్ రెవ. జి. ఇమ్మానుయేల్ తెలిపారు. ఆగిరిపల్లి మండల పరిధిలోని కనసానపల్లి పరిశుద్ధ పౌలు సి.ఎస్.ఐ చర్చి ప్రాంగణంలో రెవ. డీకన్ కె.ఐజక్ జాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో ... ప్రతి ఒక్కరూ తోటివారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని, క్రీస్తు అనుసరించిన మార్గంలో నడిచిన వారికి శాంతి సమాధానం కలుగుతుందని తెలిపారు. మానవుల పాప పరిహారార్థం క్రీస్తు ఈ లోకంలో జన్మించారని అన్నారు.పాస్టర్లు క్రిస్మస్ కేక్ కోసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను, ధన్యత- ధన్యులు బైబిల్ పుస్తకాలను ఆవిష్కరించారు. క్రిస్మస్ కేక్, కొవ్వొత్తుల ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాస్టర్లు రెవ. జె.ఆనందరావు, శామ్యూల్, భగవాన్ దాస్, ఆమోసు,అధిక సంఖ్యలో భక్తులు, విశ్వాసులు, సంఘస్తులు పాల్గొన్నారు

# సంస్థాన్ నారాయణపురం లో సిసి రోడ్లు ప్రారంభం



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీ, అంబేద్కర్ కాలనీ, ల లో డిఎంఎఫ్ నిధులతో సిసి రోడ్లను ప్రారంభించిన మాజీ ఎంపీపీ శ్రీమతి గుత్తా ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి. మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రజా పాలనలో ప్రజలకు అనుగుణంగా అనేక సామాజిక సంక్షేమ పథకాలు అందించుటకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతున్నదని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో సాగు జలాలు, విద్యుత్, రోడ్లు, విద్య, ఆరోగ్యం అందించే విధంగా కృషి జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కారంటోతు శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మండల నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొన్ రేడ్డి నరసింహ, ఉప్పరబోయిన యాదయ్య, బొమ్మరబోయిన రవికుమార్, రాచకొండ రమేష్ బాబు ,అందే యాదయ్య, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, సిగం కృష్ణ, అబ్బనగోని వంశీ, ఇటికల రామకృష్ణ, రాసమల్ల గాలయ్య, గంగనబోయిన వెంకయ్య, రాసమల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొనారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ఒక వివాహ వేడుకల్లో పాల్గొని వచ్చే క్రమంలో బుర్దిపాడ్ కూడలి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అటువైపు కారులో వెళ్ళుతు..ఎమ్మెల్యే మాణిక్ రావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళలను చూసి వెంటనే కారు ఆపి ఆమెను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రి సుపెరిండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిదంగా సిఐ తో మాట్లాడి సరైన దర్యాప్తు చేసి బాధితురాలుకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

# కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుక



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకను అధికారికంగా ఆదివారం కామారెడ్డి కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ: సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. వర్ధంతి వేడుకలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, వెంకట్ రాజు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో విషాదం





హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో రాత్రి బాలిక మృతి చెందింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షాదిహా మెహరీన్ (14) రెండవ అంతస్తు మెట్ల రైలింగ్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడింది. గుర్తించిన గురుకులం సిబ్బంది హుటాహుటిన జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. మృతి చెందిన విద్యార్థి స్వస్థలం జహీరాబాద్ పట్టణంలోని జమాల్ కాలనీ. రాత్రి భోజనం ముగించుకొని నమాజు చేసినా అనంతరం స్టడీ అవర్ పూర్తిచేసుకుని పైకి గురుకులంలోని రెండవ అంతస్తుకు వెళ్లి వస్తుండంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న చిరాగ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 26 న మేడ్చల్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

**బోయ లింగస్వామి**



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో, మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ఈనెల 26 వ తేదీన మేడ్చల్ లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు ఈ సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమాదిగ జర్నలిస్టుఫోరం రాష్ట్ర నాయకులు, ఊదరి వెంకటేష్ మహజన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ,సహాయ కార్యదర్శి బొడ్డు గణేష్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, దళిత కళా మండలి నాయకులు బర్రె సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు పిల్లి సాగర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

) లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ నాంపల్లి రమేష్- సంగీత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల ప్రభుత్వ వైద్యశాల నందు అల్ప ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించి, అనంతరం కస్తూర్బా స్కూల్, మైనార్టీ స్కూల్ పిల్లలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ భవన్ నందు ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. ఈ సందర్భంగా 100 ఆదివారాలు ఉచిత కంటి పరీక్ష లు నిర్వాహన ఇచ్చినటువంటి డాక్టర్ సంధ్యారాణి, శ్రీనివాసా చారి లకు ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, కార్యదర్శి మోగుదాల రమేష్ గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. లయన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్నాథ్, ఎండి అత్తర్ పాషా, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, వేముల నరసింహ, సిలివేరు మంగయ్య, అయ్యాదపు ప్రతాపరెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, సురోజు సత్యనారాయణ చారి, నరసింహ, జానీ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం జిల్లాల కమిటీలు

హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లో కి జిల్లాల కమిటీల నియామకం భాగంగా జనగామ జిల్లా చేనేత ఐక్య వేదిక జిల్లా కోశాధికారిగా కొడకండ్ల పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న ఉపేందర్ నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నారని ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది, జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత పరిశ్రమలు పరిరక్షణ కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆశిస్తూ మీకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్న వారు కూరపాటి సుదర్శన్ జిల్లా అధ్యక్షులు, రాపోలు వీర మోహన్ రాష్ట్ర అధ్యక్షులు, చేనేత ఐక్యవేదిక జిల్లా కోశాధికారి కొడకండ్ల వాసి కావడం గర్వకారణం అని పద్మశాలి కుల సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామం లోనీ కాశగూడెంలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఎస్డిఎఫ్)5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లకు జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గతంలో 15 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు వేయించి మరియు నేడు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు నిధులు కేటాయించడం జరిగింది. అలాగే మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందున్న దానికి ముఖ్య కారణం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. ప్రతి వాడలో సీసీ రోడ్లు వేయించి గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్ లే కాకుండా ఎస్సీ కమిటీ హాల్ కి కూడా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించు కోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. మంత్రివర్గ విస్తరణలో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే మునుగోడు నియోజకవర్గం సస్య శ్యామలంగా మారడం ఖాయమని అన్నారు. నాయకులు మాట్లాడుతూ కచ్చితంగా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని, ఇవ్వాలని పత్రికా విలేకరుల ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే మునుగోడుతో పాటు కోమటిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు అభివృద్ధి పథంలో ముందుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, బైకని యాదయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గడ్డం యాదయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బైకని కృష్ణ, నోముల ప్రశాంత్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, అహ్మాద్, నజీర్, షరీఫ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఆటో డ్రైవర్ అరెస్ట్



– ఆటో సీజ్

హైదరాబాద్,డిసెంబర్ 22/అక్షరం న్యూస్

వరంగల్ లో కొనుగోలు చేసి ఆటోలో పెద్దాపురం తరలిస్తున్న ఎండు గంజాయిని అక్కంపేట తోరణం వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఆత్మకూరు సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆత్మకూరు మండలం అక్కంపేట సమ్మక్క సారలమ్మ తోరణం వద్ద పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వరంగల్ నుంచి పెద్దాపురం కు ఆటోలో గంజాయి తీసుకొని వస్తున్న ఆటో డ్రైవర్ వంశీకృష్ణ పోలీసులను చూసి వెనుకకు తిరిగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఆటోను తనిఖీలు చేయగా అందులో ఒక బ్యాగులో 1100 గ్రాముల ఎండు గంజాయి దాని విలువ 27,500 పోలీసులు స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్ వంశీకృష్ణ విచారించగా వరంగల్లో మహమ్మద్ అనీఫ్ అనే యువకుని దగ్గర కొనుగోలు చేసి పెద్దాపురం కు తరలిస్తున్నట్లు వంశీకృష్ణ పోలీసులు తెలిపారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఒరే వంశీకృష్ణ గత ప్రతి నెల నుండి వరంగల్ లో గంజాయి కొనుగోలు చేసి పెద్దాపురంలో అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఆటోను సీస్ దర్యాప్తు చేస్తున్నట్టు. సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. గంజాయి సీజ్ చేసే ముందు అక్కంపేట పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, ఎస్సై అశోక్, గ్రామస్తుల సమక్షంలో సీజ్ చేశారు. గంజాయిని పట్టుకున్న పోలీసులను సిఐ సంతోష్ కుమార్ అభినందించారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609